


# విజయభాను





విశాఖపట్నం, మంగళవారం 29-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 248 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### నమ్మక ద్రోహం చేసిన వారికి

# గుణపాఠం చెప్తాం

- కేంద్రానికి బానిసలు కావద్దు
- అమిత్ షా.. ఏపీతో పెట్టుకోకండి
- కేంద్రం పాలనా వ్యవహారాల్లో మీ జోక్యం ఏంటి?
- వచ్చే ఎన్నికల్లో భాజపా ఓడిపోతుంది
- మహానాడు వేదికగా సీఎం చంద్రబాబు



అమరావతి: అమరావతిపై భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. మహానాడు వేదికగా ఆయన మాట్లాడుతూ.. అమరావతిలో పనులే ప్రారంభం కాలేదని షా చెప్పడం దారుణమన్నారు. యూసీలు పంపిస్తే నిజమైనవి కావని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు ఇచ్చి మొత్తం ఇచ్చేసినట్లు బుకాయిస్తారా? అని నిలదీశారు. అమరావతి ప్రణాళికలు ఇంకా సింగపూర్‌లోనే ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలవరం, అమరావతి నిర్మాణాలకు నిధులు తరువాయి 2లో

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి ఫ్యామిలీ నివాళి



హైదరాబాద్‌: మహానటుడు ఎన్టీఆర్ 95వ జయంతి సందర్భంగా నందమూరి కుటుంబం ఘనంగా నివాళి అర్పించింది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ కొడుకులు, కూతుళ్లు, మనవళ్లు, మనవరాళ్లు.. ఆయనకు నివాళులు అర్పించారు. కుటుంబీకులంతా విడివిడిగా అక్కడకు చేరుకుని కాసేపు అక్కడే గడిపారు. హరికృష్ణ ఆయన తనయులు కల్యాణ్ రామ్, ఎన్టీఆర్‌లపై అక్కడ అందరి చూపూ నిలిచింది. ఫొటోలో కల్యాణ్ రామ్ పిల్లలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టాలి**

మహానాడు వేదికపై హరికృష్ణ కూడా ఉంటే బాగుండేదని కేంద్ర మాజీ మంత్రి, ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి తరువాయి 2లో

### ఇరు పార్టీలకూ న్యాయం చేకూరేలా

# నిర్ణయం తీసుకుంటా



- సంకీర్ణ ప్రభుత్వంతో కొన్ని సమస్యలు తప్పవు
- ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తా
- ప్రజలు అసంతృప్తి పడితే రాజీనామా చేస్తా
- కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి

బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి సోమవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీతో సమా వేశం అయ్యారు. దీంతో పాటు కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్‌తోనూ మాట్లాడారు. రాష్ట్రంలో మంత్రి వర్గ కూర్పుపై వీరిద్దరూ చర్చించారు. ఈ సందర్భంగా కుమార స్వామి మీడియాతో మాట్లాడారు.

కుమారస్వామి మాట్లాడుతూ...'ఎవరికి ఏ మంత్రిత్వశాఖ బాధ్యతలు అప్పజెప్పాలనే విషయంపై మాకింకా స్పష్టత లేదు. దీనిపై పూర్తిస్థాయిలో కాంగ్రెస్ నేతలతో చర్చిస్తాం. ఇరు పార్టీలకూ న్యాయం చేకూరేలా పదవుల కేటాయింపు ఉంటుంది. కాంగ్రెస్ సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం కాబట్టి వారికే మొదటి ప్రాధాన్యం ఇస్తాం. కర్ణాటక ప్రజలు జేడీ(ఎస్)ను వద్దనుకుంటున్నట్లున్నారు. అందుకే ఎన్నికల ఫలితాల్లో మా పార్టీకి సరైన మెజార్టీ రాలేదు. కానీ, ఈసారి ఫలితాలు మారుతాయి. 6.5కోట్ల కర్ణాటక రాష్ట్ర ప్రజల మనసు గెలుచుకుంటాం. ఇకపై కొత్త కుమారస్వామిని చూస్తారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాం. ఒకవేళ హామీల అమలులో వైఫల్యం చెందినా, ప్రజల్లో నా పాలన పట్ల అసంత ృప్తి ఏర్పడినా వెంటనే రాజీనామా చేస్తాను. రైతుల రుణమాఫీతో మా హామీల అమలు మొదలువుతుంది. రుణమాఫీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని భాజపా బెదిరించింది. తరువాయి 2లో

# సామాన్యుడికి పట్టెడు అన్నం పెట్టలేని ప్రభుత్వాలెందుకు?

- ఎన్టీఆర్ ఆశయాలను బాబు కొనసాగిస్తున్నారు
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి సత్తా చాటుదాం
- మహానాడులో నందమూరి బాలకృష్ణ



అమరావతి: నమ్మక ద్రోహం చేసినవాళ్ళకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని నందమూరి బాలక ృష్ణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విజయవాడలో జరుగుతున్న మహానాడులో ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జ్ఞాపకార్థంగా ఏటా మహానాడు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. భావి తరాలకు గురుండేలా ఎన్టీఆర్ సినిమా రూపొందిస్తున్నామని తెలిపారు. ఏ కొడుకూ ఇంతవరకు తన తండ్రి పాత్ర చేయలేదని.. అలా చేసే అదృష్టం తరువాయి 2లో

# 90 వేలమందిని కాపాడాం



న్యూఢిల్లీ: మోదీ ప్రభుత్వానికి నాలుగేళ్లు నిండిన నేపథ్యంలో సోమవారం విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ మీడియాతో మాట్లాడారు. విదేశాంగ శాఖ గత నాలుగేళ్లలో చేపట్టిన కార్యక్రమాలపై ఆమె వివరించారు. గడిచిన నాలుగేళ్లలో విదేశాల్లో చిక్కుకున్న 90 వేల మంది భారతీయులను కాపాడినట్లు ఆమె తెలిపారు. విదేశాల్లో అనేక పర్యటనలు చేసిన మోదీ.. అనేక మంది భారతీయులను స్థానిక శిక్షల నుంచి రక్షించారన్నారు. విదేశాల్లో ఉంటున్న భారతీయులు ఇప్పుడు ప్రశాంతంగా జీవిస్తున్నారని ఆమె అన్నారు. ఐక్యరాజ్యసమితిలో 192 దేశాలకు సభ్యత్వం ఉందని, అన్ని దేశాలకు వెళ్లాలని మొదట్లోనే నిశ్చయించుకున్నామని, ఇప్పటి వరకు తమ అధికారులు 186 దేశాలకు వెళ్లినట్లు సుష్మా చెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలకు సిద్ధంగా లేమని తామెప్పుడూ చెప్పలేదన్నారు. కానీ తరువాయి 2లో

# ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి ప్రణబ్ ముఖర్జీ...



న్యూఢిల్లీ: భారత మాజీ రాష్ట్రపతి, కాంగ్రెస్ సీనియర్ నేత ప్రణబ్ ముఖర్జీ జూన్ 7న నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో జరిగే వార్షిక కార్యక్రమానికి ప్రణబ్‌ను ఆహ్వానించినట్టు సంఘ్ సిద్ధాంతకర్త రాకేష్ సిన్హా తెలిపారు. ఇందుకు ప్రణబ్ సైతం సమ్మతి తెలిపారని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ ఆహ్వానాన్ని ప్రణబ్ అంగీకరించడమంటే ఆర్ఎస్ఎస్ చెబుతున్న హిందుత్వాన్ని అంగీకరించడంగా అనుకోవచ్చా అనే దానికి రాకేష్ సిన్హా స్పందిస్తూ, కాంగ్రెస్ వారసత్వం, ఆర్ఎస్ఎస్ వ్యవహారాలను ఒకదానితో ఒకటి ముడిపెట్టడం ఎంతమాత్రం సరికాదన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొనడం ప్రణబ్‌తోనే మొదలు కాదని, గతంలో జయప్రకాష్ నారాయణ్ (జనాతా పార్టీ నేత), ఎన్‌జీ గోరె (ప్రముఖ మరాఠీ సోషలిస్ట్), డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ (మాజీ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి) వంటి ప్రముఖులు ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారని సిన్హా తెలిపారు.

నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో సంఘ్ శిక్షా వర్గ (ఎస్ఎస్‌వీ) మూడవ వార్షికోత్సవంలో ప్రణబ్ ప్రసంగించనున్నారు. మొదటి రెండు సంవత్సరాలు శిక్షణా శిబిరాల్లో పాల్గొన్న వారే ఫైనల్ ఇయర్ క్యాంపులో పాల్గొనేందుకు అర్హులవుతారు. ఆ తర్వాత వారిని పూర్తి స్థాయి ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లుగా తీసుకుంటారు.

### ఎన్టీఆర్ చూపిన మార్గంలో

# టీడీపీ పయనించడం లేదు

- అభివృద్ధిని అమరావతికే పరిమితం చేస్తున్నారు
- ఆరోగ్య సమస్య వచ్చినా సీఎం స్పందించలేదు
- జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విమర్శలు



శ్రీకాకుళం: ప్రేమతోటి.. అభిమానం తోటి నలిగిపోవచ్చా అంటూ పాలకొండ జనసైనికులు చూపించారు నన్ను నలిపేసారు అంటూ ప్రవాహంలా తరలివచ్చిన జనాన్ని ఉద్దేశించి ప్రసంగించారు జనసేన అధినేత పవన్ కళ్యాన్. జనసేన చేపట్టిన పోరాట యాత్ర 7వ రోజులో భాగంతో శ్రీకాకుంళం జిల్లా పాలకొండలో జరిగిన నిరసన కవాతు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు పవన్. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. నేను నా యాత్రను శ్రీకాకుళం జిల్లా నుండే ఎందుకు ప్రారంభించానంటే మన ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం. అందుకే ఈ పాలకుల మోసాలను తరిమికొట్టేందుకు జనంలో నుండి జనసైనికులు రావాలనే ఈ యాత్ర ప్రారంభించా. ఈ ప్రాంతం వెనుకబాటు తనానికి నీళ్లు, నిధులు, నియామకాలే కారణం. అయితే మీ స్థానిక రాజకీయనాయకులు తరువాయి 2లో



# జాతి గర్వించదగిన నేత ఎన్టీఆర్

## తెలుగుయువత అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు

విజయనగరం : దివంగత నేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ 96వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం స్థానిక కోట జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుయువత అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుయువత అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు మాట్లాడుతూ జాతి గర్వించదగిన నేత నందమూరి తారకరామారావు అని కొనియాడారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించడం జరిగిందన్నారు.

దేశంలో గర్వించదగ్గ నేతల్లో ఎన్టీఆర్ ఒకరని ఆయన అన్నారు. దేశ రాజకీయాల్లో సమూల మార్పులు తెచ్చిన ఘనత కూడా ఆయనదేనన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. నీతి, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరు రామారావు అని కొనియాడారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో తాను కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు మీసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుజాతి ఐక్యతకోసం ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేసారని అన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. పేదలకోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ అభినవ భగీరధుడని అన్నారు. ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప మానవతావది ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో కార్యకర్తలందరూ 2019 ఎన్నికల్లో పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ మైలపల్లి పైడిరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పండగతో సమానమన్నారు. పార్టీ నాయకులంతా ఐకమత్యంతో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలు ఇప్పటికీ ఆచరణీయమన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు మన్యాల కృష్ణ, బలివాడ అప్పారావు, జడ్పీటీసీ తుంపల్లి రమణ, వైస్ ఎంపిపి వేచలపు శ్రీను, ఎస్.కె.ఎం.బాషా, ప్రసాదుల ప్రసాద్, పిన్నింటి సూర్యనారాయణ, సారిక వెంకటరమణ, కెల్ల సూరిబాబు, కౌన్సిలర్లు బొబ్బాది త్రినాధ్, రౌతు పద్మ, కొర్నాన రాజ్యలక్ష్మి, చెన్నా రూపవాణి, కంఠ మీనాకుమారి, కరణం విజయకుమారి, ములగాడ పార్వతి, కిల్లాన మహేష్, పాగిరి పైడిరాజు, గొలగాన సురేంద్ర, కింగు శ్రీను, గంటా పోలినాయుడు, బొడ్డు మహేష్, బంటుపల్లి రమేష్, కాగిత శ్రీను, కనకల మన్మథ, ముచ్చు రామలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 2019లో జగనే ముఖ్యమంత్రి

- శంబంగి జోశ్యం

బొబ్బిలి: రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో వైసిపి పార్టీ అఖండ విజయం సాధించి జగన్ ముఖ్యమంత్రి కావాలని ఇటీవల వైసిపిలోకి వచ్చిన మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ శంబంగా చిన అప్పలనాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన కార్యాలయంలో హెూమాలు, పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో చంద్రబాబుపాలనలో అవినీతి మితిమీరి పోతున్నాదని అన్నారు.దొరికినంత దోచుకుంటునానరని బొబ్బిలి రాజు గతకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సుజయకృష్ణ రంగారావు ఏ అభివృద్ధి కార్యక్రమాలు ఆ నియోజకవర్గంలో చేపట్టలేదని తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో జరిగిన అభివృద్ధే తప్పా మరేం ప్రయోజనం ప్రజలకు కలగలేదన్నారు. తన ఆస్తులు కాపాడుకోవడానికి దేశం పార్టీలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. తన కార్యలయంలో జరిగిన ఈ సమావేశంలో వైసిపీ నాయకులు ఇంటి గోపాలరావు, టి.రామ సుధీర్, కృష్ణమూర్తి నాయుడు, డి.కోటి, ఆర్.ఈశ్వరరావు, ఎస్.వి.జీ. నాయుడు, గోవిందరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## విలువిద్యతో ఏకాగ్రత సాధ్యం - నారాయణం శ్రీనివాస్

విజయనగరం: విలువిద్యతో ఏకాగ్రత సాధ్యమౌతుందని ఎన్ సి ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో రామనారాయణం ఆర్చెరీ అకాడమీ మరియు జిల్లా క్రీడల శాఖ సంయుక్తంగా ఏర్పాటుచేసిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల పాటు జరిగిన వేసవి శిక్షణా శిబిరం ఎంతోమందిని తీర్చిదిద్దేందుకు దోహపడిందని, వేసవి శిక్షణ ముగిసినప్పటికీ రామనారాయణం ఆర్చెరీ అకాడమీ వారి విలువిద్యశిక్షణ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ప్రతీ రోజూ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు శిక్షణ ఉంటుందని అన్నారు.5 సం॥ ల వయసు, అంతకంటే ఎక్కువ వయసు గల బాలబాలికలు ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రామనారాయణం పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరాజు, ఎం వి రమణలతో పాటు విలువిద్య శిక్షకులు డి.టి గాంధీ, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అపజయాలకు కుంగిపోవాల్సిన అవసరం లేదు : ఎస్పీ

గుమ్మలక్ష్మీపురం:అపజయాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం కృషిచేయాలని ఎస్పీ పాలరాజు అన్నారు. ఆదివారం గుమ్మలక్ష్మీపురం వచ్చిన ఆయన యువతతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విలువైన సమయాన్ని వ ృథా చేయకుండా ఉపాధి అవకాశాలపైన దృష్టి సారించాలని, సెల్‌ఫోన్‌తో ఎన్ని ప్రయోజనాలున్నాయో..అంతకు మించిన అనార్థాలు ఉన్న విషయాన్ని గుర్తించాలన్నారు. తెలివైన వాళ్లే విజేతలవుతారనుకోవడం పొరపాటని, ఇష్టంతో కష్టపడి చదివితే ఫలితాలు సొంతం చేసుకోవచ్చన్నారు. 'ఈనాడు' గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు ఉన్నత స్థానానికి చేరుకున్న విషయాన్ని ప్రస్తావించారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో ప్రత్యేక ద ృష్టిసారించాలని, రోజుకు కనీసం 12 నిమిషాలు పిల్లలతో మాట్లాడాలని తెలిపారు. చదువుకున్న యువత ఖాళీగా ఉండకుండా ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి శిక్షణ ద్వారా ఉద్యోగాలు కోసం ప్రయత్నించాలని, సామాజిక కార్యక్రమాలపైన ద ృష్టిసారించినట్లైతే మంచి గుర్తింపు వస్తుందన్నారు. మారుమూల ప్రాంతంలో మంచి కార్యక్రమాలు చేపడుతున్న జీవైఎఫ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ దీపికా పాటిల్, సర్పంచి బొత్తాడ గౌరీశంకరరావు, జడ్పీటీసీ సభ్యులు అలజంగి భాస్కరరావు, ఉప సర్పంచి వై.మురళి, సీఐ రాము, ఎస్ఐ కిరణ్‌కుమార్ నాయుడు, జాతర కమిటీ సభ్యులు హరిప్రసాద్, గోపాల్, దొరబాబు, టోని తదితరులు ఉన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు.. పొట్టకూటికోసం ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన సంచార వ్యక్తులుపైన దాడులకు పాల్పడి చట్టాన్ని చేతులోకి తీసుకుంటే చర్యలు తప్పవని ఎస్పీ పాలరాజు హెచ్చరించారు. ఆదివారం గుమ్మలక్ష్మీపురం వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులు నమ్మరాదని, పార్ధీగ్యాంగులు జిల్లాలో ఎక్కడా లేవని ఎస్పీ స్పష్టం చేశారు. పొట్టకూటికోసం వచ్చిన వారికి భాషపైన పట్టులేకపోవడంతో గ్రామాల్లోని ప్రజలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారన్నారు. అనుమానిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప దాడులు చేయడం సరికాదన్నారు. ఆకతాయిలు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇప్పటికే పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## రామనారాయణంను సందర్శించిన జాయింట్ కలక్టర్

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణ ప్రాంగణం రామనారాయణం ప్రాజక్టును విజయనగరం జిల్లా జాయింట్ కలక్టర్ వెంకటరమణ రెడ్డి ఆదివారం రాత్రి కుటంబ సమేతంగా సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా ప్రాజక్టు ఉందని, రామాయణ ఘట్టాలు కళ్లకు కట్టినట్లుగా ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో జాయింట్ కలక్టర్‌ను ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## మండే ఎండలు

సాలూరు: సాలూరు పురపాలక పరిధిలో ఇటీవల ఎండలు 44 డిగ్రీలు నమోదు అయ్యాయని అధికారులు తెలిపారు. ఉక్కపోత, ఎండల వేడికి పలువురు వృద్ధులు, పిల్లలు బెంబేలెత్తిపోతున్నారు. వెంటనే ప్రభుత్వ స్పందించి వైద్య ఆరోగ్య శాక ద్వారా తగిన జాగ్రత్తలను కల్పిస్తూ ఎండవేడిమిని తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సమాజానికి హాని కలిగించే పనులు చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం: సమాజానికి హాని కలిగించే పనులు చేస్తే భవిష్యత్‌లో చర్యలు తప్పవని జిల్లా కలక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ హెచ్చరించారు. సోమవారం తన కార్యాలయంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా పురపాలక సంఘాల్లో పారిశుధ్యం మెరుగుపర్చాలన్నారు. రోడ్ల మీద చెత్తా చెదారం వేయకుండా నగర పౌరులను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఇళ్లల్లో ఉన్న పొడి, తడి చెత్తకుండీల్లో వేయాలన్నారు. వ్యాపారస్తులు, తోపుడు బళ్ల వ్యాపారులు చెత్తను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అందరిపైనా వుందని మురుగుకాల్వల్లో ఉన్న పూడికను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో మురుగునీరు నిల్లవ వల్ల వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. సోమవారం నుండి శనివారం వరకు శానిటేషన్ చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు, రెవిన్యూ, పోలీస్ అధికారులు రోడ్ల ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

**ప్రభుత్వ కార్యాలయాలు ఆకస్మిక తనిఖీ:**

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, పై అంతస్తులో ఉన్న వారు కిందకి చెత్తా చెదారం వేయకూడదని సూచించారు. ఆర్డీఓ ఆఫీసు తనిఖీ చేసాని అది పరిశుభ్రంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేవారు. కలక్టర్ కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు తొగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిశుభ్రతపై ప్రజల్లో మార్పు తీసుకుని రావాలన్నారు.

**బయోమెట్రిక్ పై ప్రత్యేక శ్రద్ధ:**

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పని సరిగా బయోమెట్రిక్ వేయాలన్నారు. బయోమెట్రిక్ అమలులో జిల్లా 10వ స్థానంలో ఉందని దీనిలో వెనుకడి వున్నామన్నారు. వచ్చే సోమవారం నాటికి 5వ స్థానంలోకి తీసుకుని రావాలని చెప్పారు. జిల్లాలో 1124 బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్లు చేయవలసివుందని, ఇ-ఆఫీసు విధానం అమలు చేయాలన్నారు. ఇ-ఆఫీసు విధానం అమలుకు అవసరమైన పరికరాలు, శిక్షణ ఇస్తామన్నారు. ఇ-ఆఫీసు విధానం ద్వారా దస్త్రాలను పంపించాలని తెలిపారు. వివిధ కార్యలయల్లో అపరిష్కృతంగా ఉన్న దస్త్రాల వివరాలను గణాంకాలతో సంబంధిత అధికారలకు వివరించాలన్నారు.

**ప్రజల సమస్యలకు పరిష్కారం చూపండి:**

మీసేవ, మీ కోసం కార్యక్రమాల్లో వచ్చిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మీ సేవలో 3301 వినతులు పరిష్కరించవలసి ఉందన్నారు. వచ్చేవారం 2 వేల దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. 90 శాతం కంటే తక్కువ ఉంటే వచ్చే గ్రీవెన్సీలో అధికారులను ప్రశ్నిస్తానని అన్నారు. ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. గృహనిర్మాణ బిల్లులు, భూ సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి.

మొదటి పేజీ తరువాయి

## సామాన్యుడికి పట్టెడు అన్నం పెట్టలేని ప్రభుత్వాలెందుకు?

తనకే దక్కిందని బాలకృష్ణ అన్నారు. సామాన్యుడికి పట్టెడు అన్నం పెట్టలేని ప్రభుత్వాలు ఎందుకని ప్రశ్నించిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం నాలుగేళ్లుగా ఎలాంటి న్యాయం చేయలేదని.. అందుకే చంద్రబాబు ధర్మపోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తలు తెదేపాకు ఉన్నారని.. వచ్చే ఎన్నికల్లోనూ సత్తా చాటి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి ఫ్యామిలీ నివాళి

అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని నెక్లెస్‌రోడ్డులోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద పురందేశ్వరి, దగ్గుపాటి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ కృష్ణా జిల్లా పేరును ఎన్టీఆర్ కృష్ణా జిల్లాగా మార్చాలని కోరారు. మహానాడును కాదు..ఎన్టీఆర్ జయంతిని పండగలా జరపాలని అన్నారు. ఎన్టీఆర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని పురందేశ్వరి కోరారు.

## నమ్మక ద్రోహం చేసిన వారికి గుణపాఠం చెప్తా

ఇవ్వకుండా మొండికేసి ఇప్పుడు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రత్యేక హెూదాకు, లోటు బడ్జెట్‌కు ఎలాంటి యూసీలు కావాలో అమిత్ షా చెప్పాలని ఎద్దేవా చేశారు.

అమిత్ షా నిన్న చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమైనదని చంద్రబాబు తెలిపారు. ఓ పార్టీ అధ్యక్షుడికి యూసీల విషయం ఎందుకని ప్రశ్నించారు. యూసీలు ఇచ్చామో.. లేదో ప్రధాని మోదీ చెప్పాలి గానీ.. అమిత్ షాకు ఎందుకని మండిపడ్డారు. పాలనా అంశాల్లో జోక్యం చేసుకోవడానికి ఆయనెవరని ప్రశ్నించారు. దేశంలోని ప్రజల సొమ్ము అంతటినీ గుజరాత్‌కు ఎలా తరలిస్తారని చంద్రబాబు నిలదీశారు. అమిత్ షా ఇప్పటికైనా దుర్మార్గపు ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. న్యాయం చేయాలని అడిగితే పవన్‌కల్యాణ్ వంటి వాళ్లతో ప్రభుత్వంపై దాడి చేయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో భాజపా పోటీ చేస్తే ఒక్కశాతం ఓట్లు కూడా రావని చంద్రబాబు పేర్కొన్నారు.

నమ్మక ద్రోహం చేసిన వారికి గుణపాఠం చెప్పేందుకు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 175 సీట్లు గెలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రానికి రాష్ట్రాలు బానిసలు కావని ఎన్టీఆర్ ఆనాడే చెప్పారని ఆయన గుర్తుచేశారు. ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కని.. దాన్నిఇవ్వకుంటే కేంద్రానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై తెదేపా కార్యకర్తలు ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఒక రాష్ట్రంతో, ఒక జాతితో అనవసరంగా పెట్టుకోవద్దని కేంద్రాన్ని, అమిత్ షాను చంద్రబాబు హెచ్చరించారు.

## ఇరు పార్టీలకూ న్యాయం చేకూరేలా నిర్ణయం తీసుకుంటా

ఆ అవకాశం భాజపాకు ఇవ్వం. అలాంటి బెదిరింపులకు భయపడం. సంకీర్ణ ప్రభుత్వం కావడంతోనే కాంగ్రెస్‌తో చర్చించనిదే ఏ నిర్ణయం తీసుకోం' అని తెలిపారు. ఈనెల 12న కర్ణాటకలోని 222 స్థానాలకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈనెల 15 వెల్లడైన ఎన్నికల ఫలితాల్లో భాజపా 104 స్థానాలు సాధించగా, కాంగ్రెస్ 78, జేడీ (ఎస్) 38, ఇతరులు 2 స్థానాల్లో గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్.. జేడీఎస్‌కు మద్దతు ఇవ్వడంతో రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.

కాంగ్రెస్ అనుమతి లేకుండా ఏదీ చేయను

కర్ణాటక ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి మరోసారి కాంగ్రెస్ పార్టీపైనే తాను ఆధారపడి ఉన్నట్టు చెప్పారు. ఆ పార్టీ అనుమతి లేకుండా ఏదీ చేయనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 'దయ' వల్లే తాను సీఎం అయినట్టు కుమారస్వామి సోమవారంనాడు పునరుద్ఘాటించారు. రాష్ట్రం పట్ల తనకున్న బాధ్యతకు కట్టుబడి ఉంటానని, ముఖ్యమంత్రిగా తన బాధ్యత తాను చేస్తానని చెప్పారు.

కాగా, ఆదివారం సైతం కుమారస్వామి కాంగ్రెస్ పట్ల తనకున్న కమిట్‌మెంట్‌ను చాటుకున్నారు. స్పష్టమైన తీర్పు ఇవ్వాల్సిందిగా తాను ప్రజలను కోరానని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలకు రుణపడి ఉన్నానని అన్నారు. 'ఇది నా స్వతంత్ర (ఇండిపెండెంట్) ప్రభుత్వం కాదు. స్పష్టమైన తీర్పు ఇమ్మని ప్రజలను కోరారు. అయితే కాంగ్రెస్ వల్లే నేను ఇవాళ సీఎం పదవిలో ఉన్నాను. 6 కోట్ల రాష్ట్ర ప్రజల తీర్పు వల్ల కాదు. అందుకు కాంగ్రెస్ పార్టీ నేతలకు రుణపడి ఉన్నాను' అని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం కన్నడనాట సంచలనం సృష్టిస్తున్నాయి.

## ఎన్టీఆర్ చూపిన మార్గంలో టీడీపీ పయనించడం లేదు

మీ శ్రీకాకుళం జిల్లాను మరిచిపోయారేమో కాని ఈ పవన్ కళ్యాణ్ మిమ్మల్ని మరిచిపోలేదు. నేను పదవుల కోసం ఇక్కడకు రాలేదు. సమస్యల్ని అర్థం చేసుకోవడానికి మాత్రమే వచ్చా. మీరు సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేస్తే పవన్ కళ్యాణ్ సీఎం కాడు. మీరు ప్రతి గ్రామగ్రామానికి పొండి.. ప్రతి సర్పంచ్ దగ్గరకూ పొండి. ప్రతి అక్క చెల్లి దగ్గరకూ వెళ్లండి.. వారి సమస్యల్ని తెలుసుకోండి. ఆ సమస్యల్ని నా దృష్టికి తీసుకురండి. ఈరోజు నేను వస్తుంటే ఎన్టీఆర్ విగ్రహాలు కనిపించాయి. ఆయన పుట్టినరోజు ఈరోజు ప్రతి చోట విగ్రహాలకు దండలు వేసి ఉన్నాయి. ఆ మహానుభావుడికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఆయన ఎక్కడున్నా ఆత్మకు శాంతి చేకూరాలనుకుంటున్నా.

మన దౌర్భాగ్యం ఏంటంటే ఆయన చూపించిన మార్గంలో తెలుగుదేశం పార్టీ పయనించడం లేదు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న మన చంద్రబాబు.. ఎప్పుడో 1983 ప్రారంభించిన స్థానిక నీటి ప్రాజెక్ట్‌కు ఇప్పటి వరకూ నిధులు ఇవ్వలేదు. ఇంకో 16 కోట్లు కేటాయిస్తే.. ఆ ప్రాజెక్ట్ పూర్తయ్యేది. కాని ఇవ్వడం లేదు ఇది మన దౌర్భాగ్యం.

టీడీపీ నుండి
ఒక్కరూపాయి తీసుకోలేదు

నాకు నాలుగు దశాబ్దాల అనుభవం ఉంది చెప్పకుంటున్నారే తప్ప ఆ అనుభవంతో ప్రజలకు ఏం చేశారు? శ్రీకాకుళం జిల్లాకు ఏం చేశారు? పాలకొండ ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. ఈ అనుభవం అంతా దోపిడీలకు పనికి వస్తుంది. ఇసుక దోపిడీ చేయడానికి పనికి వచ్చిందేమో. రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా భూకబ్జాలు, ఇసుకదోపిడీ ఎక్కువ వినిపిస్తుంది. ఒక్కో ఎమ్మెల్యే రూ.30 కోట్లకు పైగా దోచుకుంటున్నారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశానికి సపోర్ట్ చేశా.. కాని వాళ్లు ప్రజల్ని నమ్మించి మోసం చేశారు. ఇప్పుడు నేను మీ ముందుకు ఎందుకు రాగలుగుతున్నా అంటూ.. నేను వాళ్లకు సహాయం చేశా కాని వాళ్ల దగ్గర్నుండి నేనేం ఆశించలేదు. వాళ్ల దగ్గరనుండి ఒక్క రూపాయి కాని.. చిన్న అపాయింట్‌మెంట్ కాని.. చిన్న పోస్ట్ కాని నేను ఆశించలేదు అందుకే నేను మీ ముందుకు వచ్చా. ధైర్యంగా నిలబడ్డా. నాకు వ్యక్తిగత అవసరాలు వద్దు. ఈరోజున తెలుగుదేశం నాకు ఇచ్చిన బహుమతి.. నేను ఉన్న చోట కరెంట్ లేకుండా చేసి 15 మంది రౌడీలతో దాడిచేయించడం. నాకు చాలా బాధగా ఉంది. మా కష్టాలు చూడండి. మా దారిద్ర్యం చూడండి అంటూ కేంద్రానికి చెప్పేందుకు ప్రత్యేకహోదా కోసం జనంలోకి వచ్చా. కాని టీడీపీ వాళ్లు కుట్ర చూస్తూ.. వాళ్లు కూడా ప్రత్యేకహోదా అంటున్నారు.

10 మంది జనసేన సైనికుల్ని జైల్లో పెట్టారు. నాకు చాలా బాధగా ఉంది. ఉమ్మడిగా తిరిగి ఒంటరిగా బలవాలంటే కుదరదు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కావాలి. మహిళని గౌరవించే చోటే ఐశ్వర్యం ఉంటుంది. ఒకప్పుడు హైదరాబాద్ విషయంలో ఏదైతే తప్పు చేశారో.. ఇప్పుడు అమరావతి విషయంలోనూ అదే చేస్తున్నారు. అభివృద్ధిని అమరావతికి మాత్రమే పరిమితం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాను నిర్లక్ష్యం చేస్తున్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల్ని ప్రభుత్వం కాపాడుతుంది. బాధితుల్ని సీపీఎం, సీపీఐ పార్టీలను కలుపుకుని వారికి న్యాయం చేస్తా. సోమవారం ఉద్దానం సమస్యపై నేను వచ్చి పోరాటం చేస్తేనే కాని ఇక్కడ ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించలేదు. మీరు భయపడకండి. నాకు బలమైన సంకల్పం ఉంది. నాకు పదవే కావాలి అనుకుంటే 2014లోనే కేంద్ర మంత్రిని అయ్యేవాడిని. నాకు ప్రజల క్షేమమే ముఖ్యం.. మీ కనీస అవసరాలను తీర్చడానికే వచ్చింది ఈ జనసేన అంటూ ఆవేశంగా ప్రసంగించారు పవన్ కళ్యాణ్.

తెలంగాణ విడిపోవడానికి కారణాలివే

ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందడానికి నీళ్లు, నిధులు, నియామకాలే అవసరమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. తెలంగాణ కూడా వీటి కోసమే విడిపోయిందని ఆయన తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పాలకొండలో ఆయన ప్రసంగించారు. కొన్ని సంవత్సరాల నుంచి కళింగాంధ్ర, ఉత్తరాంధ్ర వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో నటనలో ఓనమాలు దిద్దుకున్నానని తెలిపారు. తోటపల్లి రిజర్వాయిర్ రైతులు కన్నీటి పర్యంతమయ్యారని తీవ్రఆవేదన వ్యక్తం చేశారు. రూ.265 కోట్లు అవసరమైన ప్రాజెక్టును పట్టించుకోకుండా పుష్కరాల కోసం రూ. 2,000 కోట్లు వెచ్చించారన్నారు. ఇటీవలే ఫైబర్ నెట్‌కోసం రూ.500 కోట్లను హెరిటేజ్‌లో పనిచేసినవారి కోసం ఇచ్చారుగానీ తోటపల్లిని పట్టించుకోలేదని విమర్శించారు.

## 90 వేలమందిని కాపాడాం

ఉగ్రవాదం, చర్చలు ఒక్కసారి కుదరవన్నారు. పాక్ ఎప్పుడూ చరిత్రను వక్రీకరిస్తుందని, వాళ్లు చట్టాన్ని నమ్మరన్నారు.

# ఎన్టీఆర్ ప్రజల ఆరాధ్యుడు

- ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి
- రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 96వ జయంతిని పురస్కరించుకుని బీచ్‌రోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఆరాధ్యుడిగా, ప్రజా సంక్షేమ పథకాలతో నూతన ఒరవడికి స్వర్గీయ ఎన్‌టిఆర్ నాంది పలికారన్నారు. ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రగతిని, ప్రజల సంక్షేమాన్ని కొత్తమలుపు తిప్పాయన్నారు. తెలుగు ప్రజల మనసుల్లో ఆయన చిరస్థాయిగా నిలచిపోతారన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఎన్.వి.వి.ఎన్.ఎస్ మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

**స్నాతకోత్సవం వాయిదా**

ఆంధ్రవిశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు తెలిపారు. ఈనెల 31వ తేదీన నిర్వహించాల్సిన స్నాతకోత్సవాన్ని వాయిదా వేసామని మరలా ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామన్నారు.

# కాలనీలను చెత్త రహితంగా ఆదర్శంగా రూపొందించండి

- 9వ వార్డు అంబేద్కర్ నగర్, బిలాల్, డాక్టర్స్ కాలనీలలో పర్యటన
- కొండవాలు ప్రాంతాలపై దృష్టి సారించండి
- కాలువలలో పూడిక తీయడం ద్వారా దోమల నివారణ
- అంబేద్కర్ కమ్యూనిటీ హాలును సక్రమంగా నిర్వహించండి
- పార్కు అభివృద్ధికి దోహదపడాలి
- రహదారులు, కాలువలు, సెంట్రల్ డివైడర్లు అభివృద్ధి చేయండి
- వి.ఎల్.టి (వేకంట్ ల్యాండ్ ట్యాక్సు) కు నోటీసులివ్వండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి పరిధిలోని కాలనీలను చెత్తరహితంగా, ఆదర్శంగా రూపొందించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 9వ వార్డుకు చెందిన అంబేద్కర్ నగర్, బిలాల్ కాలనీ, డాక్టర్స్ కాలనీలలో పర్యటించి పలు సూచనలు చేశారు. కొండవాలు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రమాదాలు నివారించడానికి అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని కాలువలలో పూడిక తొలగించాలని, ప్రతిపాదనలు రూపొందించాలని ఇ.ఇ వెంకటిని ఆదేశించారు. అంబేద్కర్ నగర్, అంబేద్కర్ కమ్యూనిటీ హాలును సక్రమంగా వినియోగించడంతోబాటు వారానికొకసారి నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా కాలనీలోని పార్కును అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. సీతమ్మధారలోని రహదారులు, కాలువలు, సెంట్రల్ డివైడర్స్ అభివృద్ధి చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా సెంట్రల్ డివైడర్స్‌లో బోగన్ విల్లా మొక్కలను నాటాలని పేర్కొన్నారు. పిన్ పాయింట్ ప్రకారం పారిశుధ్యం నిర్వర్తించాలని, పరిసరాల పరిశుభ్రతకు దోహదపడాలని అభిలషించారు.

ప్రణాళికాబద్ధంగా గృహాలు నిర్మించుకోనేలా పర్యవేక్షించాలని ఏసిపి నాయుడును ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఎక్కడికక్కడ విద్యుత్ స్తంభాలు ఉండి చెత్త తరలింపునకు అవరోధంగా ఉంటున్నందున వాటిని సత్వరం తొలగించాలని ఆదేశించారు.



పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడు, డి.ఇ పద్మజ, రాఘవులు, ఏ.ఇ నాయుడు, యస్.ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం మెయిన్ రోడ్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



సింహాచలం : 72 వ వార్డు సింహాచలం మార్కెట్ మెయిన్ రోడ్‌లో టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామా రావు 96 వ జయంతి వేడుకలు కర్రిస్వామి మరియు పి వి నరసింహం శిబిరాల్లో ఘణంగా జరిగాయి కర్రి స్వామి శిబిరంలో మందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేఖం చేసి పులమాలలు వేసి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు అనంతరం 1000 మందికి పులిహోర మజ్జిగ పంపిణీచేసారు అడివివరం కో ఆపరేటివ్ బ్యాంకు ప్రెశిడెంట్ టిడిపి నాయకుడు కర్రిస్వామి మాట్లడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ పేదలు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని ఆయన ఆశయసాధనల తో ముందుకి వెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ డైరెక్టర్స్ గంట్ల కిరణబాబు కోరాడ ఈశ్వరరావు రాజనాల సత్తిబాబు మజ్జి సూరిబాబు టిడిపి నాయకులు తోమురోతు రాము గుసి డి శంకరరావు జన్మభూమి కమిటీ సభ్యులు నరావాల అప్పారావు మేకా కాసు గోపాల్ ఇతరనాయకులు టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## జివిఎంసి గ్రీవెన్సుకు 167 ఫిర్యాదులు



విశాఖపట్నం :- జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 167 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 167 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 46 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 22, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి 82, ఆరవ జోన్‌కు సంబంధించి 14 ఫిర్యాదు లందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 44, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 13 , ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 55, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విభాగానికి సంబంధించి రెండు,ఉద్యానవనశాఖ (హార్టికల్చర్) విభాగానికి సంబంధించి రెండు, యుసిడి విభాగానికి సంబంధించి 7, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 30, ఇతరులకు సంబంధించి 14 పిర్యాదులు అందాయి.

## డయల్ యువర్ కమిషనర్‌కు 6 ఫిర్యాదులు




విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 6 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి మూడు, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవజోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## నన్ను సస్పెండ్ చేసే అధికారం గంగాధర్‌కు లేదు



అనకాపల్లి : కాంగ్రెస్ పార్టీనుండి సస్పెండ్ చేసే అధికారం అనకాపల్లి నియోజవర్గ ఇన్‌చార్జ్ అయ్యార్ గంగాధర్‌కు లేదని రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యనిర్వాహణ కార్యదర్శి కోరిబిల్లి పరమేష్ కు (పరి) లేదని అన్నారు. సోమవారం ఆయన స్దానిక విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర పదవిలో ఉన్న తనను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు గాని, రాష్ట్ర సేవాదళ్ చైర్మన్‌గాని సస్పెండ్ చేసే అవకాశం ఉందన్నారు. గంగాధర్ లాంటి చోటా నాయకులకు లేదన్నారు. నేను చేసిన తప్పెంటో తెలియజేయకుండా కనీసం సోకాజ్ నోటీస్ కూడా ఇవ్వకుండా పార్టీ నుండి కార్యకర్తను కూడా సస్పెండ్ చేసే అవకాశం లేదన్నారు. అటువంటిది తనను సస్పెంట్ చేసే అధికారం ఎవరు ఇచ్చారని, గంగాధర్‌ను నిలదీసారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా అనకాపల్లిలో అందరిని కలుపుకుని పనిచేస్తున్న తానును చూసి ఓర్వలేక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆరోపించారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఆల్‌ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి ఈ విషయమై ఫిర్యాదు చేస్తామన్నారు.

విజయవాడ వెళ్లి పార్టీ అధ్యక్షుడ్ని మంగళవారం కలవడం జరుగుతుందన్నారు. గంగాధర్ చేస్తున్న పార్టీ వ్యతిరేక కలాపాలపై వివరిస్తానన్నారు. ఈ గంగాధర్ ఇన్‌చార్జ్‌గా ఉంటే పార్టీలో పనిచేయాలేమని, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తెస్తామన్నారు. వెంటనే గంగాధర్‌ను పార్టీనుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బుద్ద కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం వర్తకుల ఘననివాళి

అనకాపల్లి : ప్రముఖ బెల్లం వర్తకులు శరగడం నరసింహ అంత్య క్రియలు సోమవారం గవరపాలెం శ్మశాన వాటికలో జరిగాయి. అనారోగ్యంతో ఆదివారం ఆయన మృతి చెందారు. ఈ సంఘటన తెలుసుకున్న అభిమానులు, వర్తక ప్రముఖులు ఆయన నివాస గృహానికి విచ్చేసి అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం తెలియజేసారు.

పేదల మనిషిగా, ఆయనకు మంచి గుర్తింపు ఉండడంతో కడసారి చూపుకోసం పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్‌కు సోమవారం సెలవు ప్రకటించారు. ఈ అంత్య క్రియల్లో బెల్లం వర్తకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జన్మస్థలంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి

**ఎన్‌టిఆర్‌కు ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర రహదారులు మరియు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు**



నర్సీపట్నం: స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా కృష్ణాజిల్లా పామర్రు మండలం నిమ్మకూరు వెళ్లి ఎన్‌టిఆర్ జన్మస్థలంలో రాష్ట్ర రహదారులు మరియు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్రమంత్రి అయ్యన్నపాత్రుడుతో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, అనకాపల్లి శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, చోడే పట్టాభిరాం, నరవ రాంబాబు, మళ్ల సురేంద్ర, పోతనరెడ్డి, రాజు మరియు జిల్లాకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో అమరావతి విజయవంతం చేయాలి

యలమంచిలి రూరల్ : దేశవ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరుతూ ఈ నెల 30,31 తేదీల్లో బాధితుల సంక్షేమ సంఘం తలపెట్టిన ఛలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు తెలిపారు. ఈసందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ ఇంత వరకూ అగ్రిగోల్డ్ బాధితుల తరపున సిపిఐ, ఏఐటియుసిలు సంయుక్తంగా పోరాడుతూ ఉండటం వల్ల కొంత వరకూ ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. బాధితులందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకూ పెద్ద ఎత్తున సంఘం ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 15వవార్డు రెల్లివీధిలో ఇటీవల మృతి చెందిన మిరపకాయ.సాయి తల్లి బంగారమ్మకు చంద్రన్న బీమా తక్షణ పరిహారం రూ. 5 వేలు భీమిలి టీడీపీ డివిజన్ అధ్యక్షులు గంటానూకరాజు అందజేశారు. ఇంకా ఈ కార్య క్రమంలో టి.డి.పి నాయుకులు కె.నాగరాజు,కె.అప్పన్న, అల్లిపిల్లి కోదండ, గండి బోయిన పోలిరాజు, మొకర నర్సింగ్ జన్మభూమి కమిటీ సభ్యులు, బీమామిత్ర వెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

## వర్తక సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పెదబాబు





అనకాపల్లి : అనకాపల్లి వర్తకసంఘం అధ్యక్షునిగా ప్రముఖ బెల్లంవర్తకులు కొణతాల లక్ష్మీనారాయణ ఆదివారం జరిగిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన, సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. దీంతో ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు, కార్యదర్శిగా కమ్మం రఘుబాబు, కోశాధికారిగా దాడి విశ్వనాధం, ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్బంగా వర్తకులు వారిని ఘనంగా సత్కరించారు. కర్రి సన్యాశినాయుడు, బుద్ద రమణాజీ, సకలా గోవింద తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా నూకరాజు జన్మదిన వేడుకలు



అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం ప్రాంతానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త యల్లపు నూకరాజు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నూకరాజు మిత్ర మండలి సభ్యులు ఆధ్వర్యంలో ఉదయం నుండి పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముందుగా, మండలంలోని వెంకుపాలెం వృద్దాశ్రమంలో వృద్దులకు భోజన సదుపాయం ఏర్పాటు చేసారు. అలాగే, పట్టణంలోని సాదువుల గుడివద్ద 100 మంది పేదలకు చీరలు పంపిణీ చేసారు. పరమేశ్వరి పార్కు వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. అనంతరం పేదలకు బియ్యం అందజేసారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు రోగలకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా మిత్ర మండలికి చెందిన గోల్డ్ వాసు, ఎల్లపు శ్రీను, బుద్ద భూలోక నాయుడు, బుద్ద జోగినాయుడు, అడ్వకేట్ నర్సింగరావు, కర్రి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణను నిలుపుదల చేయాలి : సిపిఎం



విశాఖపట్నం : విశాఖ జిల్లా సబ్బవరం మండలం నంగినారపాడు గ్రామ రెవన్యూ పరిధిలో 51, 52, 91 సర్వేనెంబరుల్లో 250 ఎకరాలు, గంగవరం గ్రామం రెవెన్యూ పరిధిలో 20, 57, 58, 59 సర్వేనెంబరుల్లో 460 ఎకరాలు మొత్తం 710 ఎకరాల భూమిని ప్రభుత్వం శాటిలైట్ టౌన్‌షిప్ పేర భూ సేకరణ నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ భూముల్లో సన్న, చిన్నకార రైతులు, పేదలు సుమారు 50ఏళ్ళుగా పంటలు వేసుకొని జీవిస్తున్నారు. ఈ భూముల్లో బోర్లు, బావులు వేసుకొని వరి, మామిడి, జీడిమామిడి, ఆకుకూరలు, కాయకూరలతోటలు సాగుచేసుకుంటున్నారు. రైతులు కూరగాయలు పండించి విశాఖ నగరంలోని మార్కెట్లుకు, ప్రజలకు అతితక్కువ ధరలకి ఇస్తూ సేవలందిస్తున్నారు. వారికి ఈ భూములు తప్ప వేరే ఆధారం లేదు. ఇప్పటికే గంగవరంలో స్థానిక ఎమ్మెల్యే గ్రామసభ నిర్వహిస్తే ప్రజలందరూ ఏకపక్షంగా భూములివ్వమని తెలియజేశారు. మేము భూములు ఇవ్వమని రైతులు, పేదలు తెలియజేసినప్పటికీ భూసేకరణను నిలుపదలచేయలేదు. ఈ భూముల్లో రైతులకు సాగు హక్కులు కల్పించలేదు. గత 15సంవత్సరాలు నుండి అర్బన్ అగ్లమేరేషన్ పేరుతో సాగుచేసుకుంటున్న రైతుల భూములను ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయలేదు. దీనివల్ల రైతులకు తీవ్రమైన అన్యాయం జరిగింది.

2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామ సభ నిర్వహించాలి. ఆ భూములపై ఆధారపడిన రైతులు, పేదల అభిప్రాయాలు తీసుకొని మెజార్టీ ప్రజాభిప్రాయం ప్రకారం భూసేకరణ చేయాల్సి వుంది. వారి అభిప్రాయల మేరకు భూసేకరణ చేపట్టాలి. ఈ భూములు అత్యంత విలువైన భూములు. ఇవి జాతీయ రహదార్లకు అనుకొని వున్నవి. భవిష్యత్‌లో విలువైన భూమిగా మారబోతుంది. ఇంత విలువ భూములను పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలు చేపట్టరాదు. టౌన్‌షిప్‌ల పేరుతో, పిపిపి పేరుతో, ప్రైవేట్ వారికి అప్పగించే ప్రయత్నాలు చేయరాదు. భూసేకరణను నిలుపుదల చేయాలి. తమరు జోక్యం చేసుకొని ఆయా గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, జిల్లా కమిటీ సభ్యులు జి.నాయన బాబు, శేషారత్నం, నంగినారపాడు మరియు గంగవరం పేదలు - రైతుల సంక్షేమ సంఘం సభ్యులు మార్టురు దేముడు, కె.చిన్నంనాయుడు, కె.నాగరాజు, లంకె తాతాబాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ప్రభుత్వ మొండి వైఖరి

తమిళనాడులోని కోరమండల తీరప్రాంత నగరమైన తూత్తుకుడిలో స్టెరిలైట్ రాగిశుద్ధి కర్మాగారం వెలువరిస్తున్న కాలుష్యానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వారిపై కాల్పులు జరిగి పదమూడు మంది మరణించడం దారుణం. స్టెరిలైట్ కంపెనీ వ్యతిరేక ఉద్యమం పట్ల ప్రభు త్వం మొదటినుంచి సరైన రీతిలో వ్యవహరించడం లేదు. పర్యావరణానికి హాని కలిగించే ఈ పరిశ్రమను సున్నిత జీవజాలం ఉన్న ఈ తీర ప్రాంతానికి సమీపంలో పెట్టనేకూడదు. రాగిశు ద్ధి సందర్భంగా వెలువడే పదార్థాల వల్ల నేల, నీరు, గాలి కలుషితమై పోతున్నాయి. అనేక మం ది క్యాన్సర్ వంటి రోగాల బారిన పడుతున్నారు. ఒకసారి ఈ కంపెనీ నుంచి గ్యాస్ లీక్ కావడంతో అనేక మంది రోగాల పాలయ్యారు. ఈ కంపెనీ వెలువరిస్తున్న కాలుష్యానికి నిరసనగా ప్రజలు ఎంతోకాలంగా నిరసనలు తెలుపుతూనే ఉన్నారు. ఇటీవల వంద రోజుల నిరసన కార్యక్రమం చేపట్టారు. వంద రోజులైన సందర్భంగా ఉద్యమకారులు కలెక్టర్ కార్యాలయం దగ్గరికి వచ్చినప్పుడు వారిని సముదాయించి పంపించాల్సింది. కానీ కలెక్టర్ లేడనే సమాధానం వారికి ఆగ్రహం తెప్పించింది. కొందరు ఆందోళన కారులు రాళ్ళు రువ్వారు. ఉద్యమకారులలో అం దరూ శాంతియుతంగా ఉండాలని లేదని, పరిస్థితి అదుపు తప్పే అవకాశం ఉందని న్యాయస్థానం ముందే హెచ్చరించింది. అయినా ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్న ఉద్యమకారుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించలేకపోయింది. పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టడానికి బదులు గురి చూసి కాల్చి చంపడం తీవ్రమైన విషయం.

అనేక మంది వ్యాధులకు కారణమైన స్టెరిలైట్ కంపెనీని మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిని మూసివేయకపోగా, మరింత విస్తరిస్తున్నట్టు తెలిసి ప్రజలు ఆగ్రహించారు. ఈ కర్మాగారం వల్ల పర్యావరణానికి హాని జరుగుతుందనే కారణంతో, తమ దగ్గర పెట్టడానికి మొదట్లోనే గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాలు తిరస్కరించాయి. కానీ తమిళనాడు ఈ కంపెనీకి అనుమతిని ఇచ్చింది. పర్యావరణానికి హాని జరుగదంటూ ఈ కంపెనీ తమిళనాడుకు సమర్పించిన నివేదిక తప్పుల తడక. మన్నార్ సముద్ర సం బంధ జాతీయ పార్క్ పర్యావరణ సున్నిత ప్రాంతమైనందు వల్ల, దీనికి సమీపంలో కాలుష్య కారక పరిశ్రమలను అనుమతించక పోవలసింది. పర్యావరణ నియమాలను ఉల్లంఘించినందుకు హైకో ర్టు ఈ కంపెనీని మూసివేయాలని 2010లో ఆదేశించింది. వాతావరణాన్ని కలుషితం చేస్తున్నందు కు సుప్రీం కోర్టు ఈ కంపెనీకి వంద కోట్ల రూపాయల జరిమానా విధించింది. తమిళనాడు కాలు ష్య నియంత్రణ మండలి దీనిని మూసివేయాలని ఆదేశించింది. కానీ అల్పమైన లొసుగులను ఆధారంగా చేసుకొని జాతీయ హరిత ట్రిబ్యునల్ మూసివేతను ఎత్తివేస్తూ కంపెనీకి అనుకూలంగా ఆదేశాలు జారీ చేసింది.

దాదాపు రెండు దశాబ్దాలుగా ఒక కంపెనీ పర్యావరణానికి హాని కలిగిస్తు న్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రజలు ఆందోళన చేస్తున్నందుకైనా చర్యలు తీసుకోకుండా కంపెనీకి పరోక్ష మద్దతు ఇస్తున్నది. కాల్పుల్లో పలువురు మరణించి దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం కావడం వల్ల ప్రభుత్వం స్పందించిందే తప్ప ప్రజ ల పట్ల, పర్యావరణ పరిరక్షణ పట్ల ఆసక్తి మాత్రం లేదు. ఇంతకాలం పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి జరిగిన హానికి బాధ్యత ఎవరిది?స్టెరిలైట్ రాగి శుద్ధి కర్మాగారం మూలంగా తలెత్తిన నిరసనను మరింత విస్తృతమైన రీతిలో ఆలోచించాలె. భారత్ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నది. ఇక్కడి వనరులను ఉపయోగించుకొని ఉత్ప త్తి చేయడానికి విదేశీ కంపెనీలు పెద్ద ఎత్తున రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పరిశ్రమల పట్ల అనుసరించే విధానంపై స్పష్టత ఉండాలె. పర్యావరణాన్ని కాపాడుకోవాలనే వారంతా అభివృద్ధి వ్యతిరేకులు కాదు. పర్యావరణానికి, స్థానిక సమాజానికి నష్టం కలుగని రీతిలో పరిశ్రమలను నిర్వహించే విధానాన్ని అమలు చేయాలె. ఇరువై ఏండ్లుగా నడుస్తున్న ఈ కంపెనీ కాలుష్య నియంత్రణ మండలితో, న్యాయస్థానంతో మొట్టికాయలు తిన్నది. అయినా నిబంధనలను ఉల్లంఘిస్తూ, స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ ఎట్లా కొనసాగుతున్నది? దేశవ్యాప్తంగా పరిశ్రమల పట్ల నియంత్రణ వ్యవస్థలు పటిష్టంగా ఉండాలె.

అన్నిటికీ తూత్తుకుడి దుర్ఘటనకు బాధ్యత వహించవలసింది రాజకీయ వర్గం. ప్రజల మనోభావాలు వ్యక్తం చేయడమైనా, వారి నిరసనోద్యమాలకు ప్రాతినిధ్యం వహించడమైనా, స్టెర్‌లైట్ వంటి సంస్థల ఆగడాలను కట్టడి చేయడమైనా రాజకీయ వర్గం బాధ్యత. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడం రాజకీయ పార్టీల విధి. తూత్తుకుడి కాల్పుల తరువాత రాజకీయ పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నాయి.

# ఖాళీ లేదా...కనికరం లేదా

**- కోటి 15లక్షలు ఖర్చు చేసినా మంచినీరివ్వలేరా..?**

**- వేములపూడి మేజర్ పంచాయతీ ప్రజల ఆర్తనాదాలు**





నర్సీపట్నం : గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) అధికారులు వేసవి తాపానికి గురైె గ్రామాల్లోని ప్రజల మంచినీటి అవస్థను తీర్చలేకపోతున్నారు. నర్సీపట్నం మండలంలోని వేములపూడి మేజరు పంచాయతీకి 2012లో 80లక్షల రూపాయలతో 90వేల లీటర్ల మంచినీటి సరఫరా సామర్థ్యం గల మంచినీటి పథకం మంజూరు చేసారు. అధికారులుదాన్ని పూర్తి చేయాలని అప్పటి ఎమ్మెల్యే ముత్యాలపాప తీవ్ర ప్రయత్నాలు చేశారు. అనంతరం మరొక రూ.5లక్షలుంటే పథకం అందుబాటులోకి వస్తుందంటే ఎంపి గ్రాంటు నుండి నిధులు విడుదల చేశారు. అయినా అధికారులు కనిపించలేదు. దీనిపై స్థానిక మంత్రి అయ్యన్నపాత్రుడు దృష్టి సారించారు. మరొక 30లక్షలు ఉంటే సంపూర్ణంగా పథకాన్ని ప్రారంభిస్తామని అధికారులు నమ్మబలికారు. దీంతో మంత్రి రూ.30లక్షలు మంజూరు చేయించారు. ఇలా ఆరేళ్లుగా కోటి 15లక్షలు ఖర్చు చేశారు. నేటికి సదరు పథకం నుండి చుక్కనీరు రాలేదు. ఇక ప్రజలు అటు అధికారులు, ఇటు ప్రభుత్వం తీరును బహిరంగంగా ఎండగడుతున్నారు. ఇప్పుడు తాజాగా మరో రూ.6లక్షలు గ్రాంటుకి అధికారులు గాలం వేశారు. ఈలోగానే ఎటువంటి అనుమతులు లేకున్నా ఏర్పాటు చేసిన వాటర్ సోర్స్ నుండి కాకుండా కెజిబివి పాఠశాల తర్వాత ఉన్న గుడి రెండు బోర్లు తవ్వించారు. అక్కడ నుండి నీరు ట్యాంక్ ఎక్కించి పథకాన్ని ఏదో విధంగా ప్రారంభించి పంచాయతీకి అంటగట్టే పనిలో పడ్డారని విమర్శలు వెల్లివిరుస్తున్నాయి. గత నెలలో జనరల్ బాడీ సమావేశంలో రెండు రోజుల్లో పథకం అప్పగిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఇచ్చిన హామీ అభాసుపాలైంది. జిల్లా అధికారులు పర్యవేక్షణకు శాఖా అధికారుల పని తీరుకు ఇది మచ్చుతునక మాత్రమే.

# విద్యాసామర్థ్యం పెంపొందించేందుకే జ్ఞానధార

కొయ్యూరు : విద్యా సామర్థ్యంలో వెనుకబడిన విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంపొందించేందుకు జ్ఞానధార కార్యక్రమం దోహదం చేస్తుందని ఎంఇఒ బోడం నాయుడు, రాజేంద్రపాలెం సర్పంచ్ గోకిరి కృష్ణకుమారి అన్నారు. 2018-2019విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఆరో తరగతిలోనికి రానున్న విద్యార్థల్లో ఇప్పటికే సామర్థ్యంలో వెనుకబడిన విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఈ నెల 28 నుండి జూన్ 9 వరకు జ్ఞానధార కార్యక్రమం పేరుతో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించి వారిలో విద్యాసామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని సిఎహెచ్ స్కూల్, కస్తూర్భా గాంధీ పాఠశాలల్లో లాంఛనంగా ప్రారంభించారు. ఇటువంటి కార్యక్రమాల వలన గురుశిష్యులు మధ్య బంధం దృఢపర్చబడుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ఉపాధ్యాయులు దుమంతి రామకృష్ణ, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

నాతవరం : ఎన్టీఆర్ 95వ జయంతి సందర్భంగా సోమవారం నాతవరంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ అధ్యక్షులు ఇటంశెట్టి దివానం మాట్లాడుతూ ఎన్టీఆర్ మన మధ్యలో లేనప్పటికి ప్రతీ పేదవాడికి గుండెల్లో నిలిచే ఉంటారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎన్నో దోహదపడ్డాయన్నారు. ఆయన అడుగుజాడల్లో టీడీపీ కార్యకర్తలు, నాయకులు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి అపిరెడ్డి మాణిక్యం, ఎస్సీసెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, హైస్కూల్ చైర్మన్ రెడ్డి వరహాలబాబు, నాతవరం మండల తెలుగు యువత సభ్యులు శెట్టి లోవ, గవిరెడ్డి శివ పాల్గొన్నారు.

# యు.చీడిపాలెంలో అగ్ని ప్రమాదం

**పూరిల్లు దగ్ధం..రూ.3లక్షల ఆస్తి నష్టం**



కొయ్యూరు : మండలంలోని ఆదివారం అర్ధరాత్రి యు.చీడిపాలెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో కించె కాంతంనకు చెందిన ఒక పూరిల్లు దగ్ధమైన సుమారు రూ.3లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది. వివరాల్లోకి వెళితే అర్ధరాత్రి సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఏర్పడిన ఈ ప్రమాదంలో ఒక్కసారిగా మంటలు చలరేగి పూరిల్లుతో పాటు రూ.80వేల నగదు, గృహోపకరణ సామగ్రి, బంగారు ఆభరణాలు, 11 కాటాల ధాన్యం, కాటా బియ్యం, వివిధ దృవపత్రాలు, బట్టలు తదితర సామగ్రి పూర్తిగా కాలిబూడిదైపోవడంతో బాధితురాలు కించె కాంతం, ఆమె కుమారుడు సతీష్ కట్టుబట్టలతో మిగిలి నిరాశ్రయులైన తమను ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఆదుకోవాలని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

# పార్టీ గెలుపునకు కృషిచేయాలి

**వైసిపి చోడవరం సమన్వయకర్త ధర్మశ్రీ**



రోలుగుంట : 2019 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నాయకులు కృషి చేయాలని వైసిపి చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ కోరారు. సోమవారం మండలంలో కంచుగుమ్మల, కొంతలం, అడ్డసారం పంచాయతీలను ఒక్కొక్క పంచాయతీ సభ్యులతో సమావేశమయ్యారు. వారి యొక్క వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైయస్.జగన్మోహనరెడ్డి రాష్ట్ర ముఖ్య మంత్రి అవడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అడ్డసరం పంచాయతీ నుండి టీడీపీ పార్టీని వీడి వైసిపిలోకి చేరిన మాజీ సర్పంచ్ చేపూరి కళ్యాణం, బాబోజి, పడాల సత్తిబాబులను పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు, రామునాయుడు, చిన్న, కృష్ణ, హరిబాబు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కవి సమయం

### విద్య-ఆవశ్యకత

చదువు చదవండి మంచి
చదువు చదవండి
అన్నదమ్ములు పంచుకోరు
పెద్దలెవరూ దోచుకోరు
వల్లెవేసిన చదువునంతను
పల్లె పల్లెకు చేరవేసి
ఉల్లమే జల్లనగ మీరు
ఊరు, ఊరు పంచుకుంటూ
॥చదువు చదవండి॥
కూడు, గుడ్డ, గూడు మనకు
సిద్ధించే విద్య కోసం
అహర్నిశలు పాటు పడుతూ
కరిగిపోతే తిరిగిరాని
కాలాన్ని వృథా చేయక
॥చదువు చదవండి॥
కలం పట్టి కావ్యాన్ని వ్రాసి
యిలలో విద్యకు సాటిలేదని
కలలతో కాలాన్ని గడపక
వున్న వూరును కన్న తల్లిని
మరువకుండా మన్ననలంది
॥చదువు చదవండి॥
సాధనే సాఫల్యమిచ్చును
సాధనే సంపదిచ్చును
సాధన చేసి సంపద పొంది
సాధించండి లక్ష్యాన్ని
॥చదువు చదవండి॥
పట్టుకపోరు పంచుకోరు
పంచుతుంటే పెరుగుతుంది
వీనులకు విందుగొలిపే
ఆకలికి అన్నమిచ్చే
॥చదువు చదవండి॥
అందర్ని ఆకర్షింపజేసే
విద్యకోసం వెంపర్లాడండి
పోజటివ్‌గా ఆలోచించి
నెగిటివ్‌ను పారద్రోలి
॥చదువు చదవండి॥
అలలు దాటిన వెంటనే
ప్రశాంతత ఉండునని
అనుభవాన్ని రంగరించి
చెప్పుచుంటి
॥చదువు చదవండి॥
చరితకోసం భవితకోసం
చిరంజీవులు కావాలంటే
చదువుయే మార్గం
చదువుయే మార్గం
॥చదువు చదవండి॥

... రచయిత
జె.కె.ఎం.నాయుడు
(తెలుగు పండిట్)
8464934747


# పంచాంగం

| మాసం : జ్యేష్ట ; తిథి: పూర్ణిమ సా.6.56; అనూరాధ రా.12.24; వర్జ్యం లేదు | మంగళవారం 29-05-2018 |
|---|---|

a **మేషం** : బంధువులను కలుసుకుంటారు. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. b **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. c **మిథునం** : స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడా కారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. d **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖు లను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెల కొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. e **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదా వకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. f **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తల పెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసు కుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకో గలుగుతారు. g **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెల కొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది, స్త్రీలకు చుట్టు ప్రక్కల వారితో సత్సంబంధాలు నెలకొంటాయి. h **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. i **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుం బీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. j **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగు తుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. k **కుంభం** :కొత్త పనులు చేపట్ట కుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యో గులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్య తలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది. L **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపా జిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మాన సిక ప్రశాం తత చేకూరుతుంది. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణి స్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు.

# పరమేశ్వరుడు మంగళ స్వరూపుడు

## సంకీర్తన



ఆయన ఆదిదేవుడు.. ఆది మధ్యాంత రహి తుడు... అడిగినవారికి, అడిగినంత ఇచ్చే బోళా శంకరుడు. తాను గరళాన్ని మింగి, లోకాలకు అమృతాన్నిచ్చిన మహోదారుడు శంకరుడు. తాను శ్మశానవాసిగా భిక్షాటన చేస్తూ, భక్తులకు సకలైశ్వరముల నిచ్చే భక్తజన సులభుడు పరమ శివుడు.అసలు 'శివం' అంటేనే 'మంగళం' లేక ''కల్యాణం అని అర్థం. పరమేశ్వరుడు మంగళస్వరూపుడు.

**శివ - అంటే పరమేశ్వరుడు.**

శివా - అంటే పార్వతి. ఇలా అయ్యవారిలోనే అమ్మవారు ఉంది. 'శివపురాణం'లోని లింగోద్భవ కథ అందరికీ తెలిసిందే. శివుడు ప్రథమంగా లింగరూపిగా వెలసిన సందర్భం - హరిబ్రహ్మల వివాద సందర్భంలో ఆ రోజు ఒకానొక మాఘమాసంలో కృష్ణ చతుర్దశి రోజు. అర్థరాత్రి వేళ! బ్రహ్మదేవుడు, విష్ణుమూర్తి తమ తమ గొప్పదనాలను గురించి వాదులాడు కుంటున్న సమయం. సృష్టిస్థితి, కారకులైన వాపరిద్దరూ అలా వాదులాడు కోవడం, వారిపై ఆవరించి యున్న 'మాయ'కు సంకేతం. ఆ మాయను తొలగించేందుకు 'మాయి' అయిన మహేశ్వరుడు పూనుకోక తప్పలేదు.

పర స్పర ఆధిక్యతను నిరూపించుకునేందుకు బ్రహ్మాస్త్ర వైష్ణవాస్త్రాలు విజృంభించినప్పుడు, ఆ ఇద్దరి నడుమన ఆదిశంకరుడు అఖండాగ్ని స్తంభంగా ఆవిర్భవించాడు. మాఘకృష్ణ చతుర్దశ్యామాది దేవో మహానిశి

శివలింగ తయోద్భూత: కోటి సూర్య సమప్రభ.

కోటి సూర్యలకు సమానమైన ప్రకాశంగల ఆ మహాలింగం ఆవిర్భావం జరిగిన రోజే మహాశివరాత్రి. ఆ మహాగ్ని స్తంభానికి ఆది, అంతం లేదు.

ఆ లింగ స్వరూపం నిర్గుణ పరతత్త్వ స్వరూపం. ఆయన శుభాలనొసగేవాడు. లోక కల్యాణమూర్తి. తనను ప్రార్థించిన వారికి కొంగు బంగారం. తనను ఎలా పూజించినా సరే, కేవలం 'భక్తి'కి మాత్రమే ప్రాధాన్యతనిచ్చే అభయంకరుడు శంకరుడు.

ఆ మహేశ్వరుని విభూది ధరించని నుదురు, ఈశ్వరార్చన చేయని జన్మం, శివాలయ లేని గ్రామం, శివ సంబంధం లేని విద్య, అత్యంత నీచములు, నింద్యములని జాబాలోపనిషత్తు చెబుతోంది.

అందుకే సాధా రణంగా మన దేసంలో శివా లయం లేని ఊరుండదు. శివాలయం లేని ఊరు స్మశానంతో సమానం.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# నవ నిర్మాణదీక్షను విజయవంతం చేయండి

## మీ కోసం (ప్రజావాణి 225 దరఖాస్తులు)

విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. మీ కోసం కార్యక్రమానికి సోమవారం 225 దరఖాస్తులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ జి.సృజన, డిఆర్‌ఓ ఇన్‌ఛార్జి సత్తిబాబు, ఆర్డీవో ఇన్‌ఛార్జి గోవిందరాజులు మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల



మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**నవ నిర్మాణదీక్షను విజయవంతం చేయండి**

జూన్ 2 నుండి 8వతేదీ వరకు నవ నిర్మాణ దీక్ష నిర్వహిస్తున్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాల్సిందిగా జాయింట్ కలెక్టర్ జి.సృజన ఆదేశించారు. అన్ని మండలాలలోను గ్రామ సభలు నిర్వహించి జన్మభూమిలో మాదిరిగా గ్రీవియన్స్‌ను తీసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు.

మండల, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు నిరంతరంగా పర్యవేక్షిం చాలన్నారు. నియోజక వర్గాలు, మండలాలు, పంచా యితీలు వారిగా మరియు జివియంసి పరిధిలో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.




**డయల్ యువర్ కలెక్టర్‌కు 8 ఫోన్‌కాల్స్**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫోన్‌కాల్స్ ద్వారా బాధితులు తమ వినతులను విన్నవించుకున్నారు. డిఆర్‌ఓ ఇన్‌ఛార్జి సత్తిబాబు ఫోన్‌కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులను వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్కాలపై తనిఖీ



వాహనములను తనిఖీ చేస్తున్న ఎస్ఐ ప్రభాకరరెడ్డి

సబ్బవరం: ఎస్‌పి ఆదేశాల మేరకు ఖైనీ గుట్కాలపై తనిఖీ నిర్వహిస్తున్నామని ఎస్ఐ ప్రభాకరరెడ్డి మరియు ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనివాసరాజు విలేకర్లకు సోమవారం తెలిపారు. మండల కేంద్రంలో మూడు రోడ్లు కూడలిలో స్థానిక ఎస్ఐ ప్రభాకరరెడ్డి తమ సిబ్బందితో మండల కేంద్రంలో సుమారు 200 వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ 24 గంటలు అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేస్తామన్నారు. గుట్కాలతో వచ్చిన ఏ వాహనమును అయినా తనఖీ చేసి అందులో గుట్కాలు వున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ చిరంజీవి, హోంగార్డులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారిని సోమవారం ఎంవివిఎస్.ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠ ప్రాంగణంలో గల సకల దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం స్వామివారితో ఏకాంతంగా చర్యలు జరిపారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి అన్న ఎన్టీఆర్

## విశాఖ డైరీ డైరక్టర్ శరగడం శంకరరావు



అన్న ఎన్టీఆర్‌కి పూలమాలలు వేస్తున్న దృశ్యం

సబ్బవరం: పేద ప్రజల ఆశాజ్యోతి అన్న ఎన్టీఆర్ అని విశాఖ డైరీ డైరక్టర్ శరగడం శంకరరావు అన్నారు. మూడురోడ్ల కూడలిలో సోమవారం అన్న ఎన్టీఆర్ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ డైరీ డైరక్టర్ శరగడం శంకరరావు పాల్గొని మూడు రోడ్ల కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ముఖ్య నాయకులు ఎన్టీఆర్ అమర్‌రహే అని నినాదాలు చేశారు. మండల ముఖ్యనాయకులు అందరూ మహానాడుకు తరలివెళ్ళగా కార్యకర్తలందరూ ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా శరగడం శంకరరావు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పేద ప్రజల ఆశాజ్యోతి అని అన్నారు. తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్ళిన మహాను భావుడన్నారు. టీడీపీ పార్టీని స్థాపించిన 9నెలలకే ముఖ్య మంత్రి అయ్యారని కొనియాడారు. మన అన్న ఎన్టీఆర్ మహాను భావుడన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించారని, అలాంటి మహానుభావుని మరిచిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి పోతురాజు, మడ్డు సూర్య నారాయణ, కె.రాజు, గొర్లె సత్యన్నారాయణ, ఎం.అక్కుబాబు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి ఫ్యాన్ వితరణ

చీడికాడ : విద్యార్థులకు మెరుగైన విజ్ఞానాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని వైఎస్సార్‌సీపీ మండల ముఖ్య నాయకులు సుంకరి శ్రీనివాసరావు అన్నారు. తన సొంత నిధులతో సీలింగ్ ఫ్యాన్‌ను కొనుగోలు చేసి గ్రంథాలయ సిబ్బందికి అందించారు. గ్రంథాలయంలో సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు.


# పేదలకు సేవచేయడంలోనే ఆనందం



విశాఖపట్నం: కందుల నాగరాజు నివాసం వద్ద కందుల నాగరాజు ఛారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. అల్లిపురంలోని సోమవారం నిరుపేదలకు బియ్యం, పాదరక్షలు పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో పాదరక్షలు, వర్షాకాలంలో గొడుగులు, చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేపట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. వారితో పాటు కుటుంబ సభ్యుల సహకారం ఆనంద దాయకమన్నారు. ట్రస్టు ఛైర్మన్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రతీ నెల 120 మంది నిరుపేదలకు, వృద్ధులకు రేషన్ అందించడం జరుగుతుందని, దానితో పాటు ప్రతీ ఏడాది అందిస్తున్న పాదరక్షలను నేడు 300 మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ద్రోణంరాజు శ్రీనివాసరావు హాజరవ్వడం ఆనందాయకమనీ, ఆయనకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు హరినాథ్, వంకాయల సూర్యనారాయణ, పి.రమేష్, పి.బంగారి శెట్టి, కె.సోమేశ్వరరావు, కొణతాల రాజు, గంటా మోహనరావు, ట్రస్టు సభ్యులు నళినీ దేవి, రమాదేవి, కేధార్‌నాథ్, బద్రీనాథ్, స్వాతి, సుప్రియ, కె.కీర్తన, శివలింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రాజ్యం- జగనన్న రాజ్యం

## పెందుర్తి వైసీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్



పరవాడ: పరవాడ వైసిపి పార్టీ కార్యాలయంలో సోమవారము వైసిపినాయకులు, కార్యకర్తలుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పాల్గొని మాట్లాడారు. అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టి కోసము కష్టించి పనిచేయాలని అన్నారు. రానున్న రాజ్యం జగన్ అన్న రాజ్యమని ఈ సందర్భంగా అయన అన్నారు. వైసిపి రాష్ట్ర సీఈసీసభ్యులు పైల శ్రీనువాసురావు మాట్లాడుతూ పార్టీ కోసము కష్టంచి పనిచేసే వాళ్ళుకు పార్టీ గుర్తింపు ఇస్తుంది అని వచ్చే ఎన్నికల్లో జగన్ అన్న ముఖ్యమంత్రి అవ్వడము తథ్యము అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరము ముత్యాలమ్మ పాలెం పంచాయితీ సమ్మింగి పాలెం గ్రామానికి చెందిన ప్రసాద్, సోమేష్, అప్పలరాజు ఆధ్వర్యంలో టిడిపికి చెందిన యాభైమంది కార్యకర్తలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పరవాడ సర్పంచ్ చుక్కరామునాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి అనేది జగన్‌మెహన్ రెడ్డి ప్రభుత్వము లోనే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంది అచ్చి బాబు, మసేనుమ్మ, చల్లా కనకారావు, బొద్దపు చిన్నారావు, వైసిపియూత్ అధ్యక్షులు పెదిశెట్టిశేఖర్, పైల అప్పలనాయుడు జూనియర్, చిన మసేను, పైల హరేష్, తాతారావు, పైల నరేష్ మరియు అధిక సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన జ్ఞానధార




భీమునిపట్నం : ప్రభుత్వ పాటశాలల్లో ఇటీవల ఐదో తొమ్మిది తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు జ్ఞానదార కార్యక్రమం ద్వారా శిక్షణా ప్రారంభమైనది ఈ శిక్షణ ఈ రోజు నుంచి వచ్చే నెల తొమ్మిది వరకూ కొనసాగుతుందని ఎం.ఈ.ఓ కె.ఏ.బాల కుమారి తెలిపారు భీమిలి మండలంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఏ.పి. ఆర్.జే సి బాలికల పాటశాల లో విద్యార్థినిలకు క్రిష్ణా కోలనీ లో ఉన్న కె.జీ.బి పాటశాల లో శిక్షణకు ఏర్పాటు చేసారు ఏ.పి.ఆర్.జే సి కేంద్రం లో ఐదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 24 మంది తొమ్మిదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 165 మంది మొత్తం 189 మంది కి అలాగే కె.జీ.బి పాటశాలలో ఐదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 16 మంది తొమ్మిదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 240 మంది మొత్తం 256 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగున్నర వరకూ విద్యార్థిని విద్యార్థులకు గణితం ,ఇంగ్లిష్ ,పి.ఎస్. ఎన్.ఎస్ లలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ సమయములో విద్యార్థిని విద్యార్థులకు బోజన వసతి సదుపాయాలు కలిపిస్తున్నామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లోకే జీ.బి.పాటశాల అధికారిని కె.గ్రేస్ లిల్లీ, మజ్జిపేట జడ్పి హేచ్స్ హెచ్ ఎం ఎం.కృష్ణారావు ,వివిధ పాటశాలల హెచ్.ఎం లు సి.ఆర్,పి సూర్య నారాయణ, పి.పరదేశి తదితరులు పాల్గొన్నారు.

# నేడు దివ్యాంగులకు బస్‌పాసులు పంపిణీ

రోలుగుంట : ఈ నెల 29న దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ శిబిరం నిర్వహించడం జరుగుతుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు మరిశా శివాజీ తెలిపారు. రోలుగుంటలో విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి ఆర్టీసి డిపో మేనేజర్ ప్రవీణా దివ్యాంగుల వద్దకు వెళ్లి మండలాల వారీగా దివ్యాంగులకు ఆర్టీసి బస్సులలో సంవత్సరం మొత్తం మీద రాయితీతో కూడిన ప్రయాణం చేయుటకు ఈ బస్‌పాసులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 29వ తేదీన రోలుగుంట మండల కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ఈ పాసును అందజేయనున్నట్లు చెప్పారు. ఒక్కొక్క పాస్‌కి రూ.40లతో పాటు జరాక్స్‌లు, సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఒక పాస్ ఫొటో తీసుకొని రావాలని సూచించారు.

మరెన్ని వివరాలకు 7386357299, 8464984763 నెంబరుకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బుగిడి నూక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి




భీమునిపట్నం : భీమిలి డివిజన్ టి.డి.పి.పార్టీ అద్యక్ష,కార్యదర్శి ఆద్వర్యంలో స్థానిక గంటా క్యాంపు కార్యాలయం లో ఎన్.టి.ఆర్ 95 వ జయంతి వేడుకలు గణంగా జరిగాయి. ముందుగా కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికి పంపిణి చేసారు. అనంతరం బ్యాంకు కాలనీ, చిన్నబజార్ లలో వున్న ఎన్.టి.ఆర్. విగ్రహనికి, అద్యక్ష, కార్యదర్శిలు గంటా నూకరాజు, గొలగాని.నరేంద్ర కుమార్ లు పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం గంట స్తంభం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. భీమిలి ప్రభుత్వ హాస్పటల్ లో రోగులకు పాలు,రొట్టెలు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో టి.డి.పి.సినియర్ నాయకులు మారోజు సత్యవర్రపసాద్ ,డొకర. సన్యాసప్పడు, కోండ్రు. శేఖర్ ,అల్లిపిల్లి కోదండ, మొకర.నర్సింగ్, కొక్కిరి అప్పన్న, వి.పోతురాజు, రమణ, కె.నాగరాజు .పి..లక్ష్మి, జీ.పోలిరాజు, హాస్పటల్ డాక్టర్ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## వి.కేర్.యు సంస్థ గ్రుడ్లు, పాలు పంపిణీ

భీమునిపట్నం : వి.కేర్.యు సంస్థ బి.పి బజూరియా షటిల్ టోర్నమెంట్ సమ్మర్ క్యాంపు లో శిక్షణ పొందుతున్న 100 మంది చిన్నారులకు వి.కేర్.యు సంస్థ సభ్యులు గ్రుడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి.పి బజూరియా షటిల్ క్లబ్ (చిట్టివలస) అద్యక్షులు కె.ఎస్.ఎం సుధాకర్ మాట్లాడుతూ ఈ సంస్థ ఇన్ చార్జ్ వెంపాడ. శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో సేవ చేయడం లో ముందు ఉంటుందని తెలిపారు. పిల్లలు చిన్నప్పటి నుండి మంచి మార్గంలో నడిస్తే మంచి స్థాయిలో ఉంటారని తెలిపారు. వి.కేర్.యు సంస్థ సభ్యులు వాండ్రాసి సతీష్, ఆర్ ఎంపీ డాక్టర్ ప్రసాద్ లు మాట్లాడుతూ వి. కేర్.యు సంస్థ ముందు మరెన్నో సేవాకార్యక్రమాలు చేస్తామని దాని కోసం సంస్థలో ఉండే ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వి. కేర్. యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు పట్టాలు ఇస్తామన్న హామీని అమలు చేయాలి

రావికమతం : సామాలమ్మ, నాగళ్లకొండ, తీన్‌వెంట అనుకొని ఉన్న గిరిజనులు సాగులో ఉన్న జీడిమామిడి తోటలకు పట్టాలు ఇవ్వాలని, తీన్‌మెంట్ క్వారీలు లీజులు రద్దు చేయాలని కోరుతూ పీరగొట్టిపాలెం గ్రామంలో గిరిజన సంఘం సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. రావికమతం మండలం టి.అర్జాపురం, చీమపాడు, గుడ్డిప, మరుపాక ప్రాంతంలో గిరిజనులు గత 30 సంవత్సరాలు జీడి మామిడి తోట పై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ అనేకసార్లు భూమి పంపిణీలో సాగుదార్లు పట్టా ఇచ్చారు కానీ గిరిజనులు పట్టా ఇవ్వకుండా రాజకీయ నాయకులు అడ్డుపడటంతో నేటి గిరిజన సాగుదార్లు పట్టా ఇవ్వలేదు. కానీ గ్రానైట్ క్వారీలకు రాయి క్వారీలకు రాజకీయ నాయకులకు రెవెన్యూ అధికార్లు ఈ క్వారీలవల్లలక్ష రూపాయలు డబ్బు సంపాదిస్తున్నారు. కానీ స్థానిక గిరిజనులకు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. డోలవానిపాలెం గిరిజనులు 2015 సంవత్సరం ఆర్డీవో అడ్డుకోవడంతో గిరిజనులందరికి పట్టా ఇస్తామని సర్వే చేశారు. కానీ సర్వే చేసి భూములకు పట్టా ఇవ్వలేదు. తక్షణమే ఆర్డీవో హామీ చేయాలని, లేకపోతే ఆర్డీవో కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్ష చేస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరా పెద్దరాజు, కెవిపిఎస్ నాయకులు ఇ.చిరంజీవి, నీలాపు దేముడు, కె.గోవిందరావు పాల్గొన్నారు.



## జ్ఞానం కోసమే జ్ఞానధార

నర్సీపట్నం : జ్ఞానం కోసమే జ్ఞానధార కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. సోమవారం వేములపూడి కేజిబివిలో 180 మంది బాలికలతో కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ శైలజ, జ్ఞానధార కోర్సు డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ కె.భవానీ, సర్పంచ్ కుమారిలక్ష్మి, మాజీ సర్పంచ్ నర్సింహమూర్తి, రిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

# గోదావరిలో దూకి ఇద్దరు ప్రేమికుల ఆత్మహత్యాయత్నం ప్రియురాలు మృతి



యానాం : యానాం ఎదురులంక వారధి పైనుంచి ఇద్దరు ప్రేమికులు గోదావరిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో ప్రియురాలు గల్లంతు అవ్వగా ప్రేమికుడ్ని మత్స్యకారులు రక్షించి యానాం ఆసుపత్రికి వైద్య నిమిత్తం తరలించారు. ప్రియురాలి మృత దేహం కోసం గజ ఈతగాళ్ళతో పోలీసు గాలిస్తున్నారు. వీరిరువురు గత 14 సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నట్లు చికిత్స పొందుతున్న కాకినాడ జగనాథపురానికి చెందిన కర్రి వెంకట శ్రీధర్ తెలిపారు. సామర్లకోటకు చెందిన ఎం లక్ష్మీ కుమారి వీరిరువురు కాకినాడ కార్పొరేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లు ప్రసాద్ వివరించారు.

ఆసుపత్రి అంబులెన్స్ డ్రైవర్‌గా, అమ్మాయి కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తుంది. ప్రసాద్‌కు అప్పటికే వివాహం కాగా మృతురాలికి గత ఐదు రోజుల క్రితం వివాహం అయ్యిందని ఇష్టంలేని పెళ్ళిచేసుకొని అమ్మయి ఇంట్లో గొడవపడి మూడు రోజుల క్రితం అమలా పురం యానాంలో తిరుగుతూ ఆదివారం రాత్రి యానాం బస్ స్టాండ్‌లో నిద్రించి సొమవారం తెల్లవారుజామున వీరిరువురు ఈ అఘత్యానికి పాల్పడ్డారు. యానాం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇసుక ర్యాంపుల తవ్వకాలపై పరిశీలన

తాళ్లరేవు : గౌతమీ గోదావరిలో పిల్లంక, గోవలంక ఇసుక ర్యాంపుల పరిధిలో అక్రమ తవ్వకాల ప్రదేశాలను అధికారుల బృందం పరిశీలించింది. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశాల మేరకు జిల్లాలోని నాల్గవ బృంద అధికారులు ప్రత్యేక నావలపై ఇసుక తవ్వకాల ప్రాంతాలకు చేరుకొని అక్రమ ఇసుక నిల్వలను నాల్గు దిక్కుల జియో ల్యాంగింగ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గోవలంకలో 21.140, పిల్లంకలో 25.704 క్యూబిక్ మీటర్ల ఇసుక ఉన్నట్లు గుర్తించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా వారు ఇసుక తవ్వకాల ప్రదేశాలను పరిశీలించారు. రావులపాలెం తహశీల్దారు సిహెచ్ ఉదయ్‌భాస్కర్, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణలు విలేకరలతో మాట్లాడారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు అధి కారుల బృందం ఆధ్వర్యంలో పిల్లంక, గోవలంక ఇసుక ర్యాంపుల పరిధిలో ఇసుక తవ్వకాల ప్రదేశాలను పరిశీలించామన్నారు. ప్రభుత్వ రికార్డుల ఆధారంగా ఇసుకను పరిశీలించిన అంశాలపై కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు బిసి చైర్మన్ ఎస్‌బాబ్జీ రాజు, తుని గ్రామీణ ఎస్ఐ స్వామినాయుడు, హెడ్‌వర్క్స్ ఎఇ శివప్రసాద్, ఇన్‌ఛార్జి డిప్యూటీ తహశీల్దార్ దివ్యభారతి, ఆర్ఐ ఎ. కేశవవర్మ, విఆర్ఒ రాధాకృష్ణ, అంజూరు వెంకన్న, పోలీసులు తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి



రావులపాలెం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, సినిమా రంగంలో అగ్రశ్రేణి నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. వాడ వాడలా నందమూరి తారక రామారావు 96వ జయంతి వేడుకలు పార్టీ నాయకులు, అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే లక్ష్మీపోలవరంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దుల సతీష్, పొడగట్లపల్లిలో సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు, పార్టీ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్, రావులపాడు, గోపాలపురం, దేవరపల్లి, ఈతకోట, కొమరాజు లంక, వెదిరేశ్వరం, కేతరాజుపల్లి గ్రామాల్లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఖ్యాతిని, ఔనత్యాన్ని ప్రపంచ నలుమూలలాకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని, రాజకీయం అంటే ఏమిటో అందరికీ తెలిసేలా తేటతెల్లం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన వ్యక్తి, సమాజంలో గుర్తుండిపోయే వ్యక్తి ఎన్‌టిఆర్ అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. అనంతరం గ్రామాల్లో పేదలకు, వృద్దులకు పాలు, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నందం వీర వెంకట సత్యనారాయణ, అల్లూరి సత్తిరాజు, బండారు శ్రీనివాస్, గోపిశెట్టి సత్తిబాబు, వెలుగొట్ల త్రిమూర్తులు, వీటి సూర్యనారాయణ, సయ్యపరాజు రామకృష్ణంరాజు, అల్లూరి కృష్ణంరాజు, అల్లూరి సూర్యనారాయణరాజు, అత్తిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలు




విశాఖపట్నం: ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయంలో సోమవారం ప్రెస్‌మీట్ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా 'ఓ.ఆర్.ఎస్. ద్రావణం మరియు జింక్ మాత్రలు ఇవ్వండి, విరోచనాలు తరిమి వేయండి' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో తీవ్ర అతిసార నియంత్రణ పక్షోత్సవాన్ని 28 నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించబడుతుంది. 0-5 సంవత్సరాల వయస్సుగల చిన్నారులలో తీవ్ర అతిసార వ్యాధి వలన కలిగే శిశు మరణాలు అరికట్టే ఉద్ధేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది మరియు ఆశా వర్కర్లు జిల్లాలోని సుమారు 11 లక్షల గృహాలను సందర్శించి అతిసార వ్యాధితో బాధపడుతున్న వారికి ఓఆర్ఎస్ మరియు తీవ్ర అతిసార వ్యాధితో బాధపడుతున్నవారికి ఓఆర్ఎస్‌తో పాటు జింక్ మాత్రలు కూడా పంపిణీచేశారు. ఈ పక్షోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆశ, అంగన్వాడి, మహిళా ఆరోగ్య కార్యకర్తలు సందర్శించి పిల్లలో అతిసార వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి ఒఆర్ఎస్, జింక్ పంపిణీచేస్తారు. ఈ వక్షోత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ తమ సహాయ సహకారాలు అందించి విజయవంతంచేయాలని జిల్లా వైద్యా మరియు ఆరోగ్యశాఖాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ వసుందర, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ జీవనరాణి, జిల్లా విస్తరణ మరియు ప్రచారణ అధికారి డాక్టర్ సిహెచ్ శ్రీధర్, ఐసిడిఎస్ అధికారిణి జి. ఉషారాణి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని అత్మహత్య

యానాం : వ్యాపార నిమిత్తం చేసిన అప్పులు తీరకపోవడంతో మనస్తాపానికి గురైన స్థానిక అయ్యన్న నగర్‌కు చెందిన ఓలేటి రాజు (25) ఉరి వేసుకొని మృతి చెందినట్లు యానాం పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి అయ్యన్ననగర్‌లో ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని అత్మహత్యాకు పాల్పడ్డాడు. ఇటీవల రొయ్యల చెరువు సాగు కోసం చేసిన అప్పులకు రొయ్యల చెరువు సరిగా పండకపోవడం అప్పు ఇచ్చినవారు అప్పు చెల్లించాలని అడుగుతుండటంతో మనస్తాపానికి గురయ్య ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్ట అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పాడిరైతులకు అండగా హెరిటేజ్ డెయిరి



అచ్యుతాపురం : పాడి రైతులకు అండగా హెరిటేజ్ డెయిరి ఉంటుందని డెయిరి మేనేజర్ కుంద్రపు శేషు అన్నారు. సోమవారం మార్టురు గ్రామానికి చెందిన పాడిరైతు ఊస అప్పారావు మృతి చెందడంతో అతని భార్య చిలుకమ్మకు మేనేజర్ శేషు 25,000 రూపాయలు చెక్కును అందచేసారు. ఈ కార్యక్రమంలో చంటిరాజు, శంకరంబాబు, రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న ధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలి

అచ్యుతాపురం : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ప్యాప్టో) ఆధ్వర్యంలో ఈ నెల 30న విశాఖ నగరపాలక సంస్థ గాంధీబొమ్మ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు ప్యాప్టో సభ్య సంఘాల నుండి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్య విజయవంతం చేయాలని జిల్లా ప్యాప్టో కోచైర్మన్ జి. మధు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేఖర్లుతో మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. సాధారణ బదిలీలను కాదన్న ప్రభుత్వం అక్రమ బదిలీలను ఆపాలన్నారు. 14 నెలలుగా నిలిచిపోయిన పదోన్నతులను ఇవ్వాలని ఉన్నతీకరించబడ్డ పోస్టులను వందశాతం పదోన్నతుల ద్వారా భర్తీచేయాలన్నారు. పాఠశాలలు తెరిచేలోగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, సైకిళ్ళు, సమరూప దుస్తులు సమకూర్చాలని ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగించరాదన్నారు.

## ఎట్టకేలకు చేపట్టిన చొప్పెల్లలో వద్ద వంతెన నిర్మాణం

ఆలమూరు :మండల పరిధి చొప్పెల్ల నుండి నవాబుపేట వెళ్లే మార్గంలో ఎన్నోఏళ్లుగా శిథిలావస్థలో వున్న వంతెనను ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులు నిర్మాణం చేపట్టడం హర్షనీయమని చొప్పెల్ల, నవాబుపేట గ్రామస్తులు అన్నారు. సుమారు రూ. 14 లక్షలు ఇరిగేషన్‌శాఖ నిధులతో నిర్మిస్తున్న ఈ వంతెనకు చొప్పెల్ల నీటి సంఘం అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి ఆదివారం భూమి పూజ చేసారు. దీనిపై ఆ గ్రామానికి చెందిన వై.యస్సార్.సి.పి జిల్లా సంయుక్త కార్యదర్శి తోరాటి లక్ష్మణరావు, మండల పరిషత్ ప్రతిపక్ష నాయకులు రాయుడు లక్ష్మణరావులు సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ కాలువలకు నీరు విడుదలచేసే లోపు చిత్తశుద్ధితో పటిష్టవంతంగా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను వారు కోరారు.

## పరవాడలో ఘనంగా ఎన్టీఅర్ జయంతి



పరవాడ: మండలకేంద్రమైన పరవాడలో ఎన్టీఅర్ జయంతి సందర్భంగా మండల టిడిపి నాయకులు విగ్రహనికి పూలమాలలు వేసి నమస్సూమంజలి తెలియపరిచారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, ఎఫ్ సిఐ మెంబర్ సన్యాశిరాజు, తెలుగుయువతఅద్యక్షులు గొర్లి గోపి, టిడిపి మండల ప్రదాన కార్యదర్శి పైల రామచంద్రరావు, రెడ్డి శ్రీనువాసురావు, చుక్క సన్యాశిరావు, రాజాన సత్యం, బొద్దపు అయ్యబాబు, గంగి రెడ్లిరవి , పైలరాధకృష్ణ తథితర్లు పాల్గోన్నారు.

## భూసమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలి

కొయ్యూరు: భూసమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను పాడేరు సబ్ కలెక్టర్ డికె.శివబాలాజీ ఆదేశించారు. సోమవారం మండలంలో పాడి, రత్నంపేట, బంగారంపేట, మర్రివాడ, దొడ్డవరం, శనివారప్పాడు గ్రామాల్లో పర్యటించి భూసమస్యలపై ఆయా గ్రామస్థులు, రైతులతో మాట్లాడారు. శనివారప్పాడులో పూర్వం నుండి సాగులో కొండ పోడు భూముల సర్వే చేశామని అక్కడ సాగు చేసిన వారికి పట్టాలివ్వనునట్లు తెలిపారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎ.రమాదేవి, ఆర్‌ఐలు కృష్ణమూర్తి, శివలతో పాటు విఆర్‌ఒలు పాల్గొన్నారు.

# కొ-ఆపరేటివ్ ఎన్నికల నోటిఫికేషన్‌పై పలువురు అభ్యంతరం

యానాం : స్థానిక కొ-ఆపరేటివ్ స్టోర్స్‌కు జూన్ 22 నుండి ఎన్నికలు నిర్వహించాలని విడుదల చేసిన నోటిఫికేషన్ అధికారులు రహస్యంగా నిర్వహించారని పలువురు నాయకులు అభ్యంతరం చేశారు. సోమవారం ఉదయం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావును కలిసి కొ-ఆపరేటివ్ స్టోర్స్ ఓటరు నమోదు ప్రక్రియ నిబంధనలను ఎవరికీ తెలియకుండా కొందరికి తెలిసేలా కొ-ఆపరేటివ్ స్టోర్స్ అధికారులు వ్యహరించిన తీరుపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో పోటీచేయాలంటే కొ-ఆపరేటివ్ స్టోర్స్‌లో నిత్యావసర సరకులు రూ. 1000 కు మించి కొనుగోలు చేయాలన నిబంధన ఎవరికీ తెలియదని అతి రహస్యంగా ఉంచవలసిన అవసరం ఏమిటని, ఓటరు నమోదు ప్రక్రియ పత్రికలలో ప్రచారం చేయకుండా గోప్యంగా కొందరు నమోదు చేసుకొవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఎన్నికలలో పోటీచేయాలనుకొన్న వారికి కొ-ఆపరేటివ్ అధికారులు వ్యవహరించిన తీరుతో అర్హతలేకుండా పోయిందని దీనిపై చర్యలు చేపట్టాలని పరిపాలనాధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఈ వ్యవహారంపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడికి ఫిర్యాదు చేయనున్నట్లు వర్తక సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న, ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి శ్యామ్యల్, బెల్లం శ్రీనివాసురావు, డి. మధు, ఆర్. శ్రీధర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా రహదారుల విస్తరణపనులు

పెద్దాపురం : పెద్దాపురం శాసన సభ్యులుగా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా చినరాజప్ప బాధ్యతలు చేపట్టినప్పటినుండి పట్టణం, నియోజకవర్గం రూపురేఖలు మారిపోయాయని అంటున్నారు. ముఖ్యంగా రూ. 60 కోట్లతో అన్ని అవసరాలతోపాటు, రోడ్ల విస్తరణకు అధిక ప్రాధాన్యతతో పనులు చేపట్టడం సర్వత్రా సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికీ 16 మంది శాసనసభ్యులు పదవులు పొందినప్పటికీ చినరాజప్ప మాత్రం పట్టణ అభివృద్ధికి కృషిచేయడం ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

సామర్లకోట - గోకవరం రోడ్డు పెద్దాపురం శతాబ్ది పార్కులను నాల్గులైన్ల రహదారిగాను, పెద్దాపురం భూరుగుపూడి రోడ్డు నాలుగులైన్ల రోడ్డుగాను, సామర్లకోట, పెద్దాపురం మునిసిపల్ పరిధిలో నాల్గు లైన్ల సిమ్మెంట్ రోడ్డు, పెద్దాపురం దర్గా సెంటర్‌నుండి ఆర్‌బి పట్నం హైవే వరకు రహదారి విస్తరణ పనులు వేగవంతంగా జరుగుచున్నాయి. ఉపముఖ్యమంత్రి నియోజకవర్గం కావడంతో నాణ్యతతోకూడిన పనులపై అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వీరిలో సిఎస్ఎన్ మూర్తి - కాకినాడ, టి. సత్యనారాయణ - రాజమండ్రి, ఎఎస్ఎస్ ప్రకాశరావు - పెద్దాపురం, వివి రమణ - సామర్లకోట ఇంజనీర్లు పర్యవేక్షక అధికారులుగా వ్యవహరిస్తున్నారు.



**గ్రేటర్ విశాఖ 15వ వార్డులో ఎస్సీ కాలనీలో శ్రీనగర్ ఎన్టీఆర్ 95వ జయంతి సందర్భంగా వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందరికీ మిఠాయిల పంచారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శంకరరావు, రాజు, జన్మభూమి కమిటీ సభ్యులు, టిడిపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**

# ఉపాధి హామీ పథకం అందరికీ పని కల్పించాలి

కొత్తపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు కోసం రోజుకు సుమారు 200 రూపాయలు ఆదాయం కల్పించాలని సంవత్సరానికి వంద రోజులు పని కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకానికి పథక సిబ్బంది పథకాన్ని నీరుగారుస్తున్నారని కూలీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పొట్టకూటికోసం కాలుతున్న కడుపుతో మండుతున్న ఎండల్లో పనిచేస్తూ కనీసం సంవత్సరానికి వంద రోజులు పని కలుగుతుందనే ఆశలకు నిరాశే మిగులుతుంది. కొత్తపల్లి మండలం లో సుమారు వందలాది సంఖ్యలో ఉపాధిహామీ గ్రూపులు ఉండగా కేవలం పదుల సంఖ్యలోనే పనులు కల్పించడం కొన్ని గ్రూపులకు అయితే సంవత్సరానికి కేవలం వారం రోజుల పని చెప్పడం కూడా గమనార్హం దీనికి కేవలం తనవాళ్ళు తనకి కావలసిన వాళ్ళు అనుకుని పథక సిబ్బంది పనిచేయడం కూడా కారణం అయ్యుండొచ్చు అదేవిధంగా పనికిరాని వాళ్ళ పేర్లు మస్తర్లోలో మాయాజాలం చేసి సొమ్ములు కాజేస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి. మండలంలో చెరువులు పంటకాలువలు ప్రభుత్వ భూములు ఇలా చాలా ఉన్నప్పటికీ పని కల్పించకపోవడం గమనార్హం.

ఒక కొత్తపల్లి పంచాయతీలోనే సుమారు ఒక ఎకరం పది సెంటర్లో ముత్యా లమ్మ చెరువు చెరువు నిండా గుర్రపుడెక్క మూసి వేసినప్పటికీ పథక సిబ్బంది దీన్ని గమనించక పోవడం కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .మండలంలో ఇలాంటి చెరువులు పూడికతీతలు చాలా పనులు ఉన్నప్పటికీ పని కల్పించక పోవడం పథక సిబ్బంది పథకాన్ని నీరుగార్చడం అవుతుంది. కూలీలకు పని కల్పించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారు ఇప్పటికైనా కూలీల కోసం వాళ్ల బతుకుల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధిహామీ పథకాన్ని సక్రమంగా నడిపించి సంవత్సరానికి వంద రోజులు పని కల్పించి పేద కూలీలకు అమ్మలాంటి అన్నం పెట్టే పథకాన్ని సక్రమంగా నడిపించే తండ్రిలా నడిపించి పేద కూలీలకు వంద రోజులు పని కల్పించాలి

# ఘనంగా యన్.టి.ఆర్ 94వ జయంతి వేడుకలు




అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్దానిక రైల్వే స్టేషన్ రోడ్ నందు ఉన్న యన్.టి.ఆర్ విగ్రహం నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్బావ నిర్మాణ కర్త,నటకిరీటి, తెలుగు జాతిని నలుమూలల వ్యాపింప జేసిన కీర్తి తెజస్సుడు నటరత్న నందమూరి. తారక రామారావు 94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మడ్డు.వీరబాబు యన్.టి.ఆర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి నాయకులు మత్తల.మరిడయ్య, గంపల.అన్నారం మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొని యన్.టి.ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# సీఆర్టీలకు ఉద్వాసన?

పార్వతీపురం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఒప్పంద ఉపాధ్యాయుల అవసరం నానాటికీ పెరుగుతోంది. కొత్త పోస్టులు మంజూరు కావాల్సింది పోయి, ఉన్న వారికే ఉద్వానస చెప్పేదిశగా అడుగులు కదులుతున్నాయి. పోస్టు మంజూరులు లేకపోయినా, పాఠశాలల్లో అవసరాలను తీర్చేందుకు గతంలో మంజూరు చేసిన సీఆర్టీ పోస్టులను ఈ ఏడాది నిలిపివేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఐటీడీఏ పరిధిలో 134 మంది ఒప్పంద ఉపాధ్యాయులు రోడ్డున పడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. 369 మందిలో 235 మందికే...: ఆశ్రమ పాఠశాలల్లో భౌతికశాస్త్రం, ఆంగ్లం, గణితం, జీవశాస్త్రం పోస్టులు మంజూరులు అంతంత మాత్రంగా ఉన్నాయి. ప్రస్తుతం నడుస్తున్నవన్నీ ఉన్నత పాఠశాలలు కావడంతో ఈ పాఠ్యాంశాలు బోధించే వారు అవసరం ఎక్కువైంది. ఉపాధ్యాయులు లేకుండా ఫలితాలు సాధించడం కష్టమని ప్రతిపాదించడంతో గత ఏడాది అదనంగా 134 పోస్టులను మంజూరుచేశారు. వీటిని అవసరానికి అనుగుణంగా వినియోగించుకొనేందుకు వెసులుబాటు కల్పించారు. అంతకు ముందు 235 మంది మాత్రమే ఒప్పంద ఉపాధ్యాయులు ఉండేవారు. ఒప్పంద ఉపాధ్యాయులు ఎంత మంది అవసరమనే విషయాన్ని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కొత్తగా ప్రతిపాదనలు పంపించాలి. అయితే 134 మందికి వేతనాలు చెల్లింపులో ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నందు ఈసారి కేవలం 235 మంది సేవలను వినియోగించుకొనేందుకు వీలుగా ప్రతిపాదనలు పంపించాల్సిందిగా ఆ శాఖ ఉన్నతాధికారుల నుంచి సమాచారం వచ్చినట్లు కార్యాలయ వర్గాలు ద్వారా తెలిసింది. దీన్ని ఉపాధ్యాయ సంఘాలు కూడా ధ్రువీకరిస్తున్నాయి. సీఆర్టీలు అందరినీ కొనసాగించాలని తాము ఇప్పటికే గిరిజన సంక్షేమ సంచాలకుడిని కోరినట్లు యూటీఎఫ్ నాయకులు చెప్పారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకుంటే.. గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలల్లో విద్యాప్రమాణాలు దిగజారి పోతాయనే ఆందోళన వ్యక్తమవుతుంది.

## సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేది భాష

**మహారాజా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఏ. కళ్యాణి**

విజయనగరం: సంస్క ృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేది భాషేనని మహారాజా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఏ. కళ్యాణి అన్నారు. మహారాజా ప్రభుత్వ సంస్క ృత కళాశాల మరియు తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా సోమవారం ఉదయం సంస్క ృత కళాశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరాన్ని జ్యోతిప్రజ్వలనం చేసి ప్రారంభించారు. మహారాజా ప్రభుత్వ సంస్క ృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ పెన్నేటి స్వప్నహైందవి మాట్లాడుతూ నేటి నుండి జూన్ 6వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనేందుకు 1వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతున్న వారందరూ అర్హులేనని, మాతృభాషపై అవగాహన కల్పించడంతో పాటు సుమతీ,వేమన, భాస్కర శతకములు, లలితా,విష్ణు సహస్రనామాలు, సరళ సంస్క ృతభాషణ కౌశలము, సంస్క ృత నాటక, ఏకాంకిల పట్ల అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్, యజుర్వేదపండితులు అల్లంరాజు సూర్యరాజేశ్వరశర్మ, సృజన వెల్ఫేర్ సొసైటీ డైరక్టర్ కె.అనిల్, పి.వి.నరసింహరాజు, శ్రీపతి రామారావు, ధర్మజ, ఎం.సుభద్రాదేవి, సతీష్, గిరిజా ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారానికి కోహ్లీ డూప్ వచ్చాడోచ్..

న్యూదిల్లీ: ఈ ఫొటోలో రాజకీయనాయకుల మధ్య కోహ్లీ ఉన్నాడేంటి! కోహ్లీ ఏమన్నా రాజకీయాల్లో చేరుతున్నాడా! అసలే ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి, గాయంతో ఇబ్బంది పడుతోన్న కోహ్లీ ఎక్కడికి వెళ్లాడబ్బా అనుకుంటున్నారా! అయితే మరోసారి ఈ ఫొటోను గమనించండి. అసలు విషయం తెలిస్తే ఎవరైనా అవాక్కవ్వాల్సిందే. ఏ స్థాయి రాజకీయ నాయకుడికైనా ఎన్నికలనగానే మొదట చేసే పని హామీల వర్షం కురిపించడమే. ఒక్కోసారి ఆ హామీలు అంతూపొంతూ లేకుండా పోయి అందరిని నవ్వుల్లో ముంచెత్తుతాయని ఈ సంఘటన చూశాక అనిపించకమానదు.

# దరఖాస్తులకు ఆహ్వానం

విజయనగరం: జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కంటోన్మెంట్‌లో నడపబడుతున్న శార్వాణీ పోలీస్ సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో సోషల్ టీచర్ మరియు నర్సరీ టీచర్‌లుగా పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా ఎస్పీ జి.పాలరాజ్ తెలియజేశారు

డిగ్రి గాని, పి.జి గాని ఉత్తీర్ణులై సోషల్ స్టడీస్‌ను ఆంగ్లంలో 7వ తరగతి విద్యార్థులకు బోధించే నైపుణయం కలిగివుండాలి. బి.ఈడి, లేదా డి.ఈడి అభ్యర్థులకు మరియు అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. నర్సరీ నుండి 5 వ తరగతి విద్యార్థులకు ఆంగ్లంలో పాఠాలు బోధించే అభ్యర్థులు కూడా కావాలి. 2వ తేదీన మౌఖిక పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

అభ్యర్థులు తమ విద్యార్హతలు తెలిపే ధృవపత్రాలతో 2వ తేదీన (ఒరిజనల్, అలాగేఒక జెరాక్స్ సెట్) నేరుగా మౌఖిక పరీక్షకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## శ్రీక్షేత్రమ్‌లో నమ్మాళ్వారుకు పంచామృతాభిషేకాలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నమ్మాళ్వారుకు పంచామృతాభిషేకాలు జరిగాయి. నమ్మాళ్వారు తిరు నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీ నరసింహాచార్యులు, చామర్తి రమేష్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం వేద మంత్రాల నడుమ శ్రీ వేంకటేశ్వరస్వామికి స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. ఈఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, సతీష్, ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

## పతంజలి స్వదేశీ సిమ్‌కార్డులు

**బీఎస్ఎన్ఎల్‌తో కలిసి త్వరలోనే తీసుకొస్తామన్న రాందేవ్‌బాబా**

న్యూదిల్లీ: పతంజలి ఉత్పత్తులతో భారతీయ విపణిలోకి దూసుకొచ్చారు ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా. అంతర్జాతీయ కంపెనీలకు దీటుగా గృహ వినియోగ వస్తువులను మార్కెట్‌లోకి తీసుకొచ్చారు. సబ్బులు, షాంపూల దగ్గర నుంచి ఇంటిలోకి అవసరమైన పచారీ సరుకులన్నింటినీ విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో సంచలనానికి తెరతీశారు రాందేవ్ బాబా. ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్‌తో కలిసి స్వదేశీ సమృద్ధి పేరుతో సిమ్‌కార్డులను తీసుకొస్తున్నారు. పతంజలి స్వదేశీ సిమ్ కార్డు ద్వారా దేశ వ్యాప్తంగా అపరిమిత ఉచిత వాయిస్‌కాల్స్ చేసుకోవచ్చు. దీంతో పాటు, 2జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లను రూ.144కే పొందవచ్చు. ఈ పథకం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత సిమ్‌కార్డు కొనుగోలు చేసిన వారు పతంజలి ఉత్పత్తులపై 10శాతం రాయితీని పొందవచ్చు.

పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు.ఈ సిమ్‌కార్డుతో పలు ప్రయోజనాలను కూడా పతంజలి అందించనుందని వార్తా ఏజెన్సీ ఏఎన్ఐ పేర్కొంది. రూ.2.5లక్షల నుంచి రూ.5లక్షల వరకూ ఆరోగ్య బీమా, ప్రమాదబీమాల ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయనుంది.

# బోగస్ గిరిజనులను ఏరివేద్దాం

-ఎంఎల్‌ఏ రాజన్నదొర

సాలూరు: బోగస్ గిరిజనులను ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నాదని ఎమెమల్యే రాజన్నదొర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1905నుంచి కులధృవీకరణ పత్రాలను పరిశీలించామని. అయితే భంజదేవ్‌కు సంబంధించిన కులపత్రాలను కోర్టు, స్క్రూట్నీకమిటీ ముందు పెట్టామని అయినా ఆయనను ఎమ్మెల్యేగా చేశారని తెలిపారు. ఒరియా క్షత్రియుడుగా అన్ని రికార్డుల్లో అతని కులం నమోదు అయినా రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి భంజదేవ్ గిరిజనుడని గవర్నర్, ప్రభుత్వం జివో జారీచేసిందని డిఎల్ ఎస్.సి ఎదుట ఆయన స్వయంగా కొండరాజు అని చెప్పారని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ చట్టంలో ఎక్కడా కొండరాజు గిరిజనుడని చెప్పలేదని తెలిపారు. గిరిజనులకు అన్యాయం జరుగుతున్నా వైసిపి నుంచి టిడిపిలోకి వెళ్ళిన ఎమ్మెల్యేలు సైతం నోరుమెదపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను న్యాయ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాని గిరిజన సంఘాలు సహకరించాలి ఆయన కోరారు.

## జిల్లాలో హ్యాపీ నెస్ ఇండెక్స్ సర్వేకు సహకరించండి

-ముఖ్య ప్రనాళికాదికారి విజయలక్ష్మి

విజయనగరం : జిల్లాలోని ప్రజలు ఆనందంగా ఉన్నారా? దుఃఖిశీగా ఉన్నారా? ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో అవినీతి ఏ రీతిలో ఉందని భావిస్తున్నారు అనే విషయాలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలనుండి ఈ నెల 28 వ తేది సోమవారం నుండి31 వ తేది గురువారం వరకు హ్యాపీ నెస్ ఇండెక్స్ పేరుతో సర్వేనిర్వహిస్తున్నట్లు ముఖ్య ప్రణాళికాధికారి జే. విజయలక్ష్మి తెలిపారు. ఈ సర్వేకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జరుగుతున్నఈ సర్వేలో బాగంగా మన జిల్లాలో మొత్తం 1500 మందిని (గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలు కలిపి) రాండమ్ గా ఎంపిక చేసి వారికి ఇవ్వబడిన 5 రకాల ప్రశ్నావళి ద్వారా వారి స్థితిగతులను అంచనా వేసి వారు ఆనందంగా ఉన్నారా? విచారంగా ఉన్నారా? అనేది తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో వివిద రంగాలకు చెందిన వారి నుండి వివరాలు సేకరిస్తామన్నారు.

ఈ సర్వే ముఖ్యప్రణాళికాధికారి పర్యవేక్షణలో తహశీల్దార్ కార్యాలయములో పనిచేయుచున్న సహాయ గణాంకాధికారులు ద్వారా చేపట్టడం జరుగుతుందని, సహాయ గణాంకాధికారులు వద్దనున్న ట్యాబ్/ఆండ్రాయిడ్ ఫోనులకు సర్వే కు సంబందించిన అప్లికేషను అప్లోడ్ చేయడం జరిగిందని వివరించారు. తద్వారా ఏ రోజు కారోజు సర్వే వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి అప్ లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వేను నిబద్ధతతో నిబంధనలకు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని ముఖ్యప్రణాళికాధికారి సహాయ గణాంకాధికారులను ఆదేశించారు.

**సర్వే నిభ0దనలు :**

- ప్రతి మండలంలో కనీసం రెండు గ్రామాలను ఎంపిక చేసుకోవాలి
- గ్రామం నుంచి కనీసం ఆరుగురు తక్కువ కాకుండా జిల్లా మొత్తంగా 1500 మందిని సర్వే చేయాలి
- వివరాలు చెప్పాల్సిన వ్యక్తుల వయస్సు 15 సంవత్సరములు పైబడి యుండాలి
- సర్వే కొరకు ఎంపిక చేసుకొనే స్త్రీ : పురుషుల నిష్పత్తి 50:50 గా ఉండాలి

## మళ్లీ విజృంభించనున్న ఎయిడ్స్

న్యూఢిల్లీ : ఎయిడ్స్ రహిత తరాన్ని అందించడానికి అవసరమైన సాధనాలు ఇప్పుడు మన వద్ద ఉన్నాయి అంటూ 2011, డిసెంబర్ 1వ తేదీన అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా చేసిన వ్యాఖ్య ఓ కొత్త చొరవకు దారితీసింది. ఎయిడ్స్‌ను కనుగొన్న 30 సంవత్సరాల అనంతరం ఆయన చేసిన ఈ వ్యాఖ్య వైద్య రంగానికే స్ఫూర్తినిచ్చింది. అప్పటికే దాదాపు మూడు కోట్ల మంది మరణానికి కారణమైన ఎయిడ్స్‌కు వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రపంచం కలసికట్టుగా ముందుకు కదిలింది. ఆ కృషి ఫలితంగానే ఇప్పుడు ఎయిడ్స్ రోగులను పీపుల్ లివింగ్ విత్ హెచ్ఐవీ అని పిలుస్తున్నారు.

# అభాగ్యులకు వైద్యం ఉచితంగా అందాలి

- కళా ఆసుపత్రి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన
- నిష్ణాతులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య చికిత్సలు
- మురికివాడలలో ఉచిత వైద్యసేవలందిస్తాం
- కళా ఆసుపత్రి అధినేత డా. పైడి వెంకటరమణమూర్తి



విశాఖ సిటీ : నగరంలోని అన్ని మురికివాడలు, కొండవాలు ప్రాంతాలలో నివసిస్తున్న, వైద్య సదుపాయాలు అందుబాటులో లేని అభాగ్యులకు మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందించడమే ధ్యేయంగా కళా ఆసుపత్రి యాజమాన్యం ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని కళా ఆసుపత్రి అధినేత డా. పైడి వెంకటరమణమూర్తి తెలియజేశారు. నగరంలోని 39వ వార్డు మాధవధారలో నూతనంగా యువకులు స్థాపించిన మానవ సేవే మాధవ సేవ అసోసియేషన్ మరియు కళా ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మాధవధారలోని మాధవ సమాజం వేదికగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి నగరంలో వైద్య రంగంలో నిష్ణాతులైన వివిధ విభాగాలకు చెందిన వైద్యులు హాజరై ఉచిత సేవలనందించారు.

ఈ శిబిరంలో 1200 పైచిలుకు రోగగ్రస్తులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశారు. గైనికాలజీ, న్యూరాలజీతోపాటు రక్తపరీక్షలు నిర్వహించి మధుమేహం, బి.పి., సుగర్, ఇ.సి.జి., పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా కళా ఆసుపత్రి అధినేత డా. పైడి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ మురికి వాడలలో నివసిస్తున్న అభాగ్యులకు ఆరోగ్య సూచనలు కల్పించేందుకు సరైన వైద్యానికి నోచుకోని వారికి వైద్య సదుపాయాలు కల్పించేందుకే కళా ఆసుపత్రి వారు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసారన్నారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. వేసవి తాపంలో ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరంలో గైనకాలజీస్టు డా. కళావతి, డా.సీతారామయ్య, డా. పి. జగదీశ్వరరావు, డా. ప్రసాదరెడ్డి, డా. మోహనరావు, డా. బత్తులు, డా. శిరీష, డా.కార్తీక్, డా. ప్రసాదరెడ్డి, డా.నాగభూషణరావు, డా. లక్ష్మణరావుతోపాటు కళా ఆసుపత్రి సిబ్బంది మరియు మానవ సేవే మాధవ సేవ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. రామన్న, వైస్ ప్రెసిడెంట్‌లు ఎస్. భానుప్రకాష్, ఎం. కోదండరావు, జనరల్ సెక్రటరీ ఎస్. జయకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధనుంజయస్వామి, జాయింట్ సెక్రటరీ ఎల్. వి. సుధాకర్, ట్రెజరర్ ఎస్. సతీష్ కుమార్ మరియు సభ్యులు, స్థానిక మాజీ కార్పొరేటర్ సనపల సీతారామాంజనేయులు, మాజీ కార్పొరేటర్ పూజారి మధుసూధనరావుతో పాటు పైడాడ రమణి కుమారి, సనపల చంద్రమౌళి, బంగార్రాజు, పాండురంగారావు, వరప్రసాద్, మాధవ యువజన సమాజం అధ్యక్షుడు బగాతి శ్రీరామ్మూర్తి, యువ నాయకుడు కర్రి రాజేష్ బాబు, సనపల అప్పలస్వామి (బొజ్జన్న) స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## టీడీపీ ప్రజా వ్యతిరేక పాలనను

# ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలి



- సమన్వయంగా పని చేద్దాం.. విజయం సాధిద్దాం..
- పార్టీకి వార్డు, బూత్ కమిటీలే కీలకం
- వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నంః విశాఖపట్నంలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి తెలుగుదేశం పార్టీ చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజల దృష్టికితీసుకువెళ్లి పాలకులు చేస్తున్న మోసాలపై ప్రజలలో అవగాహన కలిగించాలని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయి రెడ్డి పిలుపునిచ్చారు. విశాఖపట్నంలోని ఆయా నియోజకవర్గాల వార్డు, బూత్ కమిటీల సమావేశాలను వైకాపా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు, ఇందులో భాగంగా సోమవారం ఉదయం దక్షిణ నియోజకవర్గం, సాయంత్రం ఉత్తర నియోజకవర్గంలోని వార్డు అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత నాలుగేళ్ళగా బిజెపితో అంటకాగి ఇప్పుడు వారితో విభేదాలు తెచ్చుకుని బిజెపికి మద్దతు ఉపసంహరించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నదని, దీనిని ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన సభలో వివరించారు. ఇందుకు అందరం కలిసి సమిష్టిగా పని చేసి, వైకాపాకు వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి తీరాలని పిలుపునిచ్చారు. అధిష్టానం ఎవరి కృషిని బట్టి వారికి ఆయా స్థానాలను కల్పించడం జరుగుతుందని, అంతేకాని ఏ ఒక్కరినీ ప్రత్యేక దృష్టితో ప్రత్యేక స్థానాన్ని కల్పించడం జరగదని ఆయన సూచించారు. పార్టీ అభివృద్ధికి వార్డు నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి నుంచి కష్టపడి పని చేయాలని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ విజయసాయి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ ఇన్‌ఛార్జి తైనాల విజయకుమార్, దక్షిణ నియోజకవర్గం నుండి సమన్వయకర్త కోలా గురువులు, మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, విభజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, నియోజకవర్గ వార్డు అధ్యక్షులు, బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గం నుండి సమన్వయకర్తలు సనపల చంద్రమౌళి, సత్తి రామకృష్ణా రెడ్డి, పసుపులేటి ఉషా కిరణ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రొంగలి జగన్నాథం, వార్డు అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్షా సమావేశంలో బయపడిన 'దక్షిణ' విభేదాలు



విశాఖ సిటీః వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ విజయసాయి రెడ్డి విశాఖ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డు, బూత్ స్థాయి సమీక్షా సమావేశంలో వైకాపా దక్షిణ నియోజకవర్గ అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఈ నియోజకవర్గంలో కొంతమంది వ్యక్తులు పార్టీ నిబంధలు ఉల్లంఘిస్తూ పని చేస్తున్నారని నియోజకవర్గ

### 'కోలా' అణచివేతకు గురవుతున్నారంటూ ఆందోళన

### పార్టీకి నష్టం జరుగుతుందటున్న రాజీవ్ వర్గీయులు

### సర్దిచెప్పిన ఎంపీ విజయసాయి రెడ్డి

సమన్వయకర్త అయిన కోలా గురువులను అణచి వేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని కొంతమంది అణచివేస్తున్నారని కోలా గురువులు వర్గీయులు అవేదన వ్యక్త చేశారు. అయితే, కొండా రాజీవ్ వర్గీయులు కొన్ని అంశాలను విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వెంటనే విజయసాయిరెడ్డి కలుగజేసుకుని అధిష్టానం ఆదేశాల మేరకు ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు నెరవేర్చాలని, వ్యక్తిగత ద్వేషాలకు పోయి పార్టీకి నష్టం చేకూర్చవద్దని ఆయన నచ్చజెప్పారు. పార్టీలో పదవులు అధిష్టానం నిర్ణయం మేరకే ప్రకటిస్తారని, ఇందులో ఎవరి ప్రమేయం గాని, ఎలాంటి పైరవీలు గాని జరగటానికి వీల్లేకుండా నిర్ణయాలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న జన్‌వెస్లీకు, గరికిన గౌరీకి, కొండా రాజీవ్ గాంధీకి అధిష్టానమే నేరుగా పదవులు ప్రకటించిందని ఆయన ఇరు వర్గాలకు నచ్చజెప్పారు.

## నిస్తేజంగా 'ఉత్తర' సమావేశం

### మొక్కుబడిగా హాజరయిన ముగ్గురు సమన్వయకర్తలు

### పెట్టుబడి వర్గాలు పార్టీలో చేరుతున్నాయన్న నిరుత్సాహం

ఉదయం 'దక్షిణ' సమీక్షా సమావేశం వాడివేడిగా జరిగినా.. సాయంత్రం మాత్రం ఉత్తర నియోజకవర్గ సమావేశం నిస్తేజంగా చల్లబడిపోయింది.

ఇందుకు ఒక నియోజకవర్గానికి ముగ్గురు సమన్వయకర్తలు ఉన్నారన్న అంశం పరోక్షంగా స్పష్టమైంది. వార్డు, బూత్‌స్థాయి అధ్యక్షులతో ఈ సమీక్షలో వార్డు సమస్యలు గాని, పార్టీలో ఉన్న లోటుపాట్లపై గానీ తూ..తూ..మంత్రంగానే చెబుతూ ఎవరికి వారు ముగించేశారు. పూర్తి స్థాయిగా పార్టీ పరిస్థితులను సమీక్షించలేదు. ఎవరికి వారు మనసులో విభేదాలు ఉన్నా నవ్వుతూ కార్యక్రమాన్ని కొనసాగించేశారు. ఇందులో భాగంగా విశాఖ పార్లమెంటరీ ఇన్‌ఛార్జి తైనాల విజయకుమార్ మాట్లాడుతూ సభలోప్రాంగణం తేజోమయంగా లేకుండా సభ్యులంతా నిస్తేజంగానే ఉన్నారని తైనాల ఛలోక్తి విసిరారు.

## క్రీడల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



విశాఖపట్నం : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని జోన్ - 4 జోనల్ కమీషనర్ రమణమూర్తి అన్నారు. సోమవారం 39వ వార్డు మాధవధార ఇందిరాగాంధీ బాక్సింగ్ మోమోరియల్ క్లబ్ అద్వర్యంలో వేసవి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు, ప్రజలు క్రీడల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. బాక్సింగ్ వల్ల శరీర ధారుడ్యం పెంపొందించుకోవడంతో పాటు విద్యార్ధులకు చదువు పట్ల మక్కువ చుపుతారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రీడల పట్ల అవగాహన పెంపొందించాలని కోరారు. ఇందిరాగాంధీ మోమోరియల్ క్లబ్ వ్యవస్థాపకులు మాజి కార్పొరేటర్ పూజారి మధుసూధనరావు మాట్లాడుతూ ప్రతి యేడాది వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1980వ యేడాదిలో క్లబ్ స్థాపించడం జరిగిందని అన్నారు. అప్పటి నుండి క్రీడాకారులకు భాక్సింగ్ శిక్షణను ఇస్తు క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ బాక్సింగ్‌లో ప్రావీణ్యం సంపాదించి వివిద ఉద్యోగాల్లో స్దిరపడ్డారని అన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషన్ చేతుల మీదుగా క్రీడాకారులకు పాలు, గ్రుడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సనపల వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ అసోషియేసన్ ఉపాధ్యాక్షులు కంచరాన సూర్యనారాయణ, ద్రోణచార్య అవార్డు గ్రహిత ఐ.వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్ప్ అధారిటి చిఫ్ కోచ్ జాన్‌గాలియట్, ఎఎంహెవో మురళీమోహన్, కోచ్‌లు పి.సీతారామాంజనేయులు, పి.మోహన్‌గాంధీ, జిల్లా భాక్సింగ్ అసోషియేసన్ కోచ్ పి.మోహన్‌గాంధీ, శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్షులు భగవతి శ్రీరామమూర్తి, తేన్నెటినగర్ పార్కు అధ్యక్షులు నంబాళ్ళ ఈశ్వరరావు, నంబాళ్ళ అశోక్‌బాబు, సనపల త్రినాధస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తగ్గిన బంగారం ధర

న్యూదిల్లీ: గత కొద్ది రోజులుగా పడుతూ లేస్తూ వస్తున్న బంగారం ధర సోమవారం భారీగా తగ్గింది. భారతీయ విపణిలో పది గ్రాములు పసిడి రూ.405 తగ్గడం ద్వారా రూ.32వేల దిగువకు పడిపోయింది. సోమవారం నాటి బులియన్ ట్రేడింగ్‌లో స్వచ్ఛమైన 10గ్రాముల పసిడి రూ.31,965కు చేరింది. అంతర్జాతీయంగా సానుకూల పరిణామాలు లేకపోవడం, స్థానిక ఆభరణాల తయారీదారుల నుంచి డిమాండ్ కొరవడటం వల్లే పసిడి ధర తగ్గిందని బులియన్ ట్రేడింగ్ వర్గాలు తెలిపాయి.

మరోపక్క వెండి కూడా బంగారం బాటలోనే పయనించింది. కిలో వెండి రూ.370 తగ్గడం ద్వారా రూ.41వేల మార్కును కోల్పోయి, రూ.40,830 పలుకుతోంది. అననుకూల అంతర్జాతీయ పరిణామాలు సెంటిమెంట్‌ను దెబ్బతీయడంతో బంగారం కొనుగోలుకు మదుపరులు అంతగా ఆసక్తి చూపలేదు. అంతర్జాతీయంగా 0.30శాతం తగ్గిన పసడి ధర ఔన్సు 1,296.20 డాలర్లుగా ఉంది. వెండి కూడా 0.36శాతం తగ్గి ఔన్సు 16.51డాలర్లకు చేరింది.




## వైకాపా ఐసీయూలో ఉంది : లోకేశ్



విజయవాడ: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి భాజాపానే ప్రధాన ప్రత్యర్థి అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు వేదికగా ప్రసంగించిన ఆయన.. ప్రస్తుతం వైకాపా ఐసీయూలో ఉందని.. దానికి భాజపా ఆక్సిజన్ అందిస్తోంద న్నారు. ప్రజలు పొరపాటున వైకాపాకి ఓటేస్తే భాజాపాకి వేసినట్లేనన్నారు. భాజపా తాను సొంతగా ఏమీ చేయలేక కొత్త నటులను, కుల సంఘాలను రంగంలోకి దించుతోందని ఆరోపించారు. ఉద్దానంలో ప్రభుత్వం నీటి ప్లాంట్లను ఏర్పాటు చేసిందని.. ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గానికి కేటాయించిన వాటర్ ప్లాంటును ఉద్దానానికి ఇచ్చిన విషయాన్ని పవన్‌కల్యాణ్ గుర్తించాలన్నారు. పద్ధతి ప్రకారం పాలన చేస్తుంటే ప్రతిపక్షాలన్నీ కలిసి తమపై ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాలకు దమ్ముంటే తనపై చేస్తున్న ఆరోపణలను సాక్ష్యాలతో సహా నిరూపించాలని సవాల్ చేశారు. తాను తాతకు, తండ్రికి చెడ్డపేరు తెచ్చేలా ఎప్పుడు వ్యవహరించనని లోకేశ్ స్పష్టం చేశారు. 68 ఏళ్ల వయస్సులో రాష్ట్రం కోసం నిత్యం ముఖ్యమంత్రి కష్టపడుతున్నారని తెలిపారు. తెదేపా ప్రభుత్వం వేసిన సీసీ రోడ్ల మీదే ప్రతిపక్షాలు నడుస్తున్నాయని... తప్పుడు ప్రచారం చేస్తే తిప్పికొట్టే బాధ్యత తమపై ఉందన్నారు. చంద్రబాబును భారీ మెజార్టీతో మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య కొందరు కావాలనే చిచ్చు పెడుతున్నారని లోకేశ్ ఆరోపించారు. తిరుమల వెంకన్నను అనవసరంగా రాజకీయాల్లోకి లాగుతున్నారని.. ఆయన జోలికొస్తే ఎలా మాడి మసైపోతారో అందరికీ తెలుసని పేర్కొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com